"బాణం" మార్కు కిర్పూరం బిళ్లలు మరియు
"రెయిన్ బో" "RAINBOW" అతి సువాసన గలఅగరుబత్తి
లనే ఎల్లప్పుడు వాడండి.
Manufactured by:-
ANUPAMA INDUSTRIES,
12-14 Kazi Sayed St., Bombay 9

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

# ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 201

టెక్స్‌మో మోటార్లు & పంపులు
Phone 2347
Grams Texmotor
TEXMO
ఒక సంవత్సరము గ్యారంటీ
టెక్స్‌మో ఇండస్ట్రీస్, పార్కు రోడ్, విజయవాడ-1

విజయవాడ, మంగళవారం 26-10-1965 THE ANDHRA PATRIKA MORNING * * 6 పుటలు : 8 పైసలు

# కాశ్మీర్ అంతరంగిక పరిస్థితిపై చర్చలో భారత్ పాల్గొనబోదు

## భద్రతామండలికి స్పష్టీకరణ

## భారత్ అంతరంగిక వ్యవహారంలో జోక్యం పెట్టుకోవాలన్నదే పాక్ ఎత్తు: ఢిల్లీ హెచ్చరిక

### నేడే మండలి సమావేశం

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 25:

పాకిస్తాన్ కోరినట్లుగా, కాశ్మీర్ అంతరంగిక పరిస్థితిని గురించి చర్చించటానికి యత్నం జరిగే సమయంలో భద్రతామండలి చర్చలో తాము పాల్గొనబోమని భారత్ హెచ్చరిక చేసింది

సమితి కార్యాలయం, అక్టోబరు 25: కాశ్మీర్ సమస్య పై చర్చకు భారత్ వ్యతిరేకతనువెల్లడించినప్పటికీ, భారత కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 1.30 గంటలకు భద్రతా మండలి సమావేశం ఏర్పాటు చేయబడింది.

'జమ్మూ కాశ్మీర్‌లో దిగ జారిపోతున్న పరిస్థితిపై చర్చ' కు గాను భద్రతా మండలి సమావేశం తప్పాలని పాకిస్తాన్ కోరింది.

భద్రతామండలిని ప్రచార ప్రయోజనాల కోసం, భారత సార్వభౌమ్య అంతరంగిక వ్యవహారాలపై చర్చల కోసం పాకిస్తాన్ దుర్వినియోగ పరుస్తున్నదని భారత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి మండలి అధ్యక్షునికి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

సహకారం చూపటానికి భారత్ యిక ఎంత మాత్రం అంగీకరించబోదని తెలియజేయటానికి భారత విదేశవ్యవహారాలమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నేడు సోవియట్ ప్రతినిధి శ్రీ ఫెదరెంకోను, మండలి అధ్యక్షులు శ్రీ లోపేజ్‌ను, ఇతర సభ్యులను కలుసుకోవలసి ఉంది.

ఈ నెలలో భద్రతామండలి అధ్యక్షుడైన సెనేటర్ హెక్టర్ పి. రెస్‌కు సమితిలోని భారత శాశ్వత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి నిన్నరాత్రిలందజేసిన లేఖలో పైవిధంగా పెచ్చరిక చేయటం జరిగింది.

ఈ లేఖపై సెనేటర్ రెస్ భద్రతా మండలి సభ్యదేశాలతో నేడు సమాలోచనలు జరుపుతారని భావించటం జరుగుతున్నది.

భద్రతామండలి అధ్యక్షుడు సభ్యదేశాల ప్రతినిధులకు ప్రతినెలా చేసే విందు నేడు మధ్యాహ్నం జరుగుతున్నది. ఆ సందర్భంలో వారు లోపాయికారిగా చర్చించే అవకాశం ఉన్నది.

భారత—పాక్ సంఘర్షణలో యుద్ధ విరమణ పూర్తిగా భగ్నమైనదన్న సాకుతో భద్రతామండలి సమావేశాన్ని పాకిస్తాన్ గత శుక్రవారంనాడు కోరింది.

నేటిరాత్రి సమావేశం జరుగుతుందని అధికారికంగా ప్రకటించలేదు. గడచిన శుక్రవారంనాడు పాక్ ప్రతినిధిలేఖ అధికారికంగా అందకముందే పాకిస్తాన్—కోరికను పురస్కరించుకొని భద్రతామండలి సమావేశం సోమవారంనాడు జరగనున్నట్లు అధ్యక్షుడు రెస్ వ్యక్తం చేశారు.

భద్రతామండలి సభ్యదేశాలన్నీ అంగీకరించాయనీ, ఒక్క రష్యా మాత్రమే తమ సమ్మతిని తెలుపలేదనీ దవుత్యర్గ్గలవారు నిన్నరాత్రి తెలిపారు.

భారత ప్రతినిధి లేఖలో ఇంకా యిలా ఉన్నది :— భారత్‌పై దురాక్రమణ రెండు పర్యాయాలు జరిపి వైఫల్యం పొందిన పాకిస్తాన్ ఇప్పుడు భద్రతామండలిని ఈ ప్రచారంకోసం ఉపయోగించుకోవానికే, "కేవలం భారత సార్వభౌమ్య ప్రతిపత్తి చెందిన అంతరంగిక వ్యవహారంపై చర్చ జరపించటానికే" ఘట్టిస్తున్నది.

అట్టి చర్చలలో భారత్ పాల్గొనజాలదు. అయితే భారత ప్రధాని శ్రీ శాస్త్రికి, సమితి కార్యదర్శి ఉథాంట్ మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలనుపట్టి యుద్ధవిరమణ గురించి చర్చించేనిమిత్తం మాత్రమే భద్రతా మండలి సమావేశంలో భారత్ పాల్గొనగలదు.

అక్టోబర్ 18 న భద్రతామండలి అధ్యక్షునికి అందజేసిన లేఖలో పాక్ ప్రతినిధి, కాశ్మీర్‌లోని అంతరంగిక పరిస్థితి గురించి కేవలం అసత్యం, నిరాధారమైన ఆరోపణలు చేశారు.

అక్టోబర్ 22 నాటి లేఖలో పాక్ ప్రతినిధి అదే పాత ఆరోపణలను తిరిగి వల్లించారు. జమ్మూ, కాశ్మీర్ పరిస్థితిని, సెప్టెంబర్ 22 నాటి తీర్మానంలోని అంశాలను గురించి చర్చించే నిమిత్తం, భద్రతామండలి సమావేశం జరగాలని పాక్ ప్రతినిధి ఆ లేఖలో కోరారు.

పాకిస్తాన్ అభ్యర్థనను పురస్కరించుకొని సోమవారంనాడు భద్రతామండలి సమావేశం జరిపే యోచన ఉన్నట్లు తెలుస్తున్నది.

ఈ సమావేశంపట్ల భారత్ వైఖరిని స్పష్టంగా తెలుపవలసిందని మా ప్రభుత్వం నన్ను ఆదేశించింది. భద్రతామండలి సెప్టెంబర్ 20 నాడు ఆమోదించిన తీర్మానంలోని ఆచరణాంశాలలో మొదటిదానికి సంబంధించిన విషయాల పరిశీలనలో అన్నివిధాల సహకరించటానికి మా ప్రతినిధివర్గం సంసిద్ధంగా ఉన్నది.

ఈ విషయంలో భారత్ అభిప్రాయాలను ప్రధాని శ్రీ శాస్త్రి సమితి కార్యదర్శికి అక్టోబర్ 18 న పంపిన లేఖలో విపులీకరించారు.

వారుభయుల మధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలకు సంబంధించిన అంశాలపై చర్చించే నిమిత్తం భద్రతామండలి సమావేశమవుతున్నపక్షంలో మా ప్రతినిధివర్గం అట్టి చర్చలో పాల్గొనడానికి సంసిద్ధమయ్యే ఉండేది. జమ్మూ, కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమైన రాష్ట్రమనే విషయం పెక్కు పర్యాయాలు భద్రతామండలికి భారత్ స్పష్టంగా తెలిపింది.

"జమ్మూకాశ్మీర్‌లో తీవ్రరాజకీయ పరి

(మిగితా 2 వ పేజీలో)



1959 లో చైనా దురాక్రమణదారులతో పోరాడి అసువులు బాసిన భారత్ పోలీసు వీరులకు ఈనెల 21 వ తేదీన ఢిల్లీలోని 'వీరస్మారక' శిలావిగ్రహముందు వందనం సమర్పించారు.

## పాకిస్తాన్‌చే పోరు విరమణ ఉల్లంఘనలు

### పరిశీలకుల సంఘం అధికారి నివేదిక ధృవీకరణ

సమితి కార్యాలయం, అక్టోబర్ 25

పోరువిరమణను ఉల్లంఘించి పాకిస్తాన్ కాల్పులు జరుపుతున్నట్లు, పరిశీలకుల పరిశోధనలో వెల్లడైందని, సమితి పరిశీలక సంఘం ప్రధానాధికారి జనరల్ మెక్‌డొనాల్డ్ తెలియజేసిందాన్ని, ఉథాంట్ నేటి ఉదయం భద్రతా మండలికి సమర్పించిన నివేదికలో పేర్కొనబడ్డది.

రాజస్థాన్ ప్రాంతంలో సంఘర్షణలు జరుగుతున్న కారణంగా, సైనికవ్యూహ సంబంధమైన సర్దుబాటు అక్కడనుంచే ప్రారంభం కావాలని, జనరల్ మెక్‌డొనాల్డ్ పాకిస్తాన్‌కు సూచించారు.

అయితే సమితి పరిశీలక సంఘం పర్యవేక్షణలోఉన్న రేఖ వెంటనా సైనిక వ్యూహ సంబంధమైన సర్దుబాట్ల జరగటమే మంచిదని పాకిస్తాన్ జవాబిచ్చింది.

#### ఉల్లంఘనల వివరాలు

రావల్‌కోట్— పూంచ్ రంగం: పూంచ్ భారత్ సరిహద్దగా,అఖ్నూర్ మైళ్లు దూరంలో పోరువిరమణ రేఖను ఉల్లంఘించి కొంత భూభాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించుకున్నదని భారత్ చేసిన ఫిర్యాదుపై పరిశోధన జరపగా పాకిస్తానీ దళాలు భారత్ వైపున సూరు గజాల లోపల ఉన్నవని వెల్లడైంది.

కోట్లీ— గౌహాతి రంగం: పోరువిరమణకు తూర్పున ఒక మైలులోపుగా భారత్‌వైపున ఉన్న పాకిస్తానీ స్థావరాలపై భారత్‌దళాలు కాల్పులు జరిపినన్న పాక్ ఫిర్యాదును పరిశీలకులు ధృవపర్చారు. పాకిస్తానీ దళాలు హోవిట్జర్‌లతోతిరిగి కాల్పులు జరిపారు.

మెంధార్‌కు ఆరు మైళ్లు పశ్చిమంగా, పోరువిరమణ రేఖకు ఒక మైలు తూర్పున భారత్‌వైపున వున్న తమ స్థావరంపై భారత దళాలు రికాయిల్లెస్ తుపాకులతో కాల్పులు జరిపినవని పాకిస్తాన్ ఫిర్యాదు చేసింది. ఆ కాల్పులు తాము వినలేదనీ, పాకిస్తాన్ శతఘ్నులు మాత్రం నాలుగు రౌండ్లు కాల్పులు జరిపినవనీ పరిశీలకులు చెప్పారు.

అక్టోబరు 19 న పాకిస్తానీ దళాలు శతఘ్నులతోను, 81 మిల్లీమీటర్ల ఫిరంగులతోను, చిన్నరకం ఆయుధాలతోనూ, పోరువిరమణ రేఖకు మైలున్నంచి మైలు న్నురలోపలగా ఉన్న భారత స్థావరాలపై కాల్పులు జరిపాయని పరిశీలకులు చెప్పారు.

కోట్లీనౌషేరా రంగం: పోరువిరమణ రేఖకు భారత్‌వైపున అరమైలులో ఉన్న పాకిస్తాన్ స్థావరంపై భారత్ దళాలు అగ్నివర్షం కురిపించాయని పాక్ ఫిర్యాదు చేసింది. ఈ గుండ్లవర్షాన్ని పరిశీలకులు ధృవీకరించలేదు. కోట్లీనౌషేరా రోడ్ లోని ఖుయిరాటాకు ముందున్న ప్రాంతంనుంచి పాకిస్తాన్ శతఘ్నులతో కాల్పులుజరిపిందని వారు తెలిపారు.

అక్టోబర్ 19 వ తేదీ మధ్యాహ్నం కూడా పాకిస్తాన్ శతఘ్నులతో కాల్పులు జరిపిందని నౌషేరాలోని పరిశీలకులు చెప్పారు భారత శతఘ్నులు తిరిగి కాల్పులు జరిపాయి రాత్రి కూడా కాల్పులు జరిగాయి కాని, ఉభయ పక్షాలలో ఎవరు కాల్పులు ప్రారంభించారో పరిశీలకులు నిర్ణయించలేకపోయారు

జమ్మూ— సియాల్‌కోటురంగం అఖ్నూర్ వద్ద భారతీయులు పోరువిరమణరేఖను దాటారని పాకిస్తాన్ చేసిన ఫిర్యాదును పరిశీలకులు పరిశోధించగా అక్టోబరు 18 వ తేదీ ముగ్గురు భారతసైనికులు రేఖను దాటినట్లు వెల్లడైంది.

—:o:—

## 1965 నోబెల్ శాంతి బహుమతి

### సమితి శిశుసంక్షేమ నిధికి లభ్యం

ఓస్లో, అక్టోబరు 25: సమితి శిశు సంక్షేమనిధికి 1965 నోబెల్ శాంతి బహుమతి ఇవ్వనున్నట్లు నార్వేజియన్ పార్లమెంటు తాలూకు నోబెల్ బహుమతుల నిర్ణాయక సంఘం నేడు ఇక్కడప్రకటించింది.

సమితికిగాని లేదా దాని అధికారులకు గాని నోబెల్ బహుమతుల నిర్ణాయక సంఘం ఇంతటి గౌరవం లభింపజెయ్యటం ఇది నాలుగవసారి.

డా. రాల్ఫ్‌బంచ్‌కి పాలస్తీనా పోరాటంలో తాము జరిపిన శాంతి సాధన కృషికిగాను 1950లో నోబెల్ బహుమతి లభించింది

గత సంవత్సరం బహుమతి అమెరికా పౌరహక్కుల ఉద్యమం నాయకుడు డా మార్టిన్‌లూథర్‌కింగ్‌కు లభించింది

### న్యూయార్క్ ప్రత్తి మార్కెట్

న్యూయార్క్, అక్టోబర్ 25

| | |
|---|---|
| ప్రారంభం ధర | 27 35 |
| ముగింపు ధర. | |

## పాకిస్తాన్‌లోని భారత హైకమీషనర్‌ను రప్పిస్తా ఢిల్లీ ఉత్తర్వు

న్యూఢిల్లీ, అక్టోబర్ 25:

పాకిస్తాన్‌లోని హైకమిషనర్ శ్రీ కేవల్ సింగ్‌ను సమాలోచనల నిమిత్తం భారత్ ప్రభుత్వం ఇక్కడికి తిరిగి రప్పించింది.

ఈ సందర్భంగా నేడు మధ్యాహ్నం వెలువడిన అధికార ప్రకటన ఈ క్రింది వివరాలను తెలుపుతున్నది.

కరాచీలోని భారత హైకమిషనర్, తదితర భారత దౌత్య సిబ్బందిపై దౌర్జన్యకాండలను, ప్రత్యేకంగా హక్కులను ఉల్లంఘించి పాకిస్తానీ అధికారులు అత్యాచారాలు జరిపారు. భారత హైకమిషనర్ కార్యాలయాన్ని నివాస గృహాలను, హైకమిషనర్ తదితర అధికారులను పాక్ సాయుధ పోలీసులు సోదాచేసినారు. తదితర విధాలుగా కూడా వారిని అవమానించారు. ఈ సంఘటనల దృష్ట్యా, అంతర్జాతీయ న్యాయ సూత్రాల ఉల్లంఘనల విషయంలో పాకిస్తాన్ తప్పును సర్దుబాటు చేసుకోకపోవటం దృష్ట్యా, సమాలోచనలకై హైకమిషనర్‌ను తిరిగి రప్పించాలని భారతప్రభుత్వం నిర్ణయించింది.

శ్రీ కేవల్‌సింగ్ నేడిక్కడికి వచ్చారు.

శ్రీ కేవల్‌సింగ్ పాకిస్తాన్‌కు భారత్ కలిగిన క్షమాపణను ఆ దేశం యిచ్చే వరకూ ఢిల్లీలోనే ఉంటారనీ, పాకిస్తాన్‌కు తిరిగి వెళ్లబోవచ్చునని ఒకఅధికార ప్రతినిధి అన్నారు. భారత హైకమీషనరుయొక్క మనోధైర్యం దృష్ట్యా పాకిస్తాన్ ప్రభుత్వం తమ దేశం వెళ్లడానికి సన్నాహాలు పూర్తిచేసుకున్నారు పాక్ హైకమిషనర్ హెస్సయిన్ యిరాక వెళ్లాలనుకున్నారు కాని, కేంద్ర ప్రభుత్వం అందుకు అనుమతించలేదు. శ్రీ కేవల్‌సింగ్ స్వదేశం వచ్చేదాకా అగమని మన ప్రభుత్వం ఆయనను నిలువు చేసింది అని పాక్ ప్రతినిధి ఒకరన్నారు.

పాక్ హైకమిషనర్ అర్షాద్ హుస్సయిన్ ఢిల్లీనుంచి రేపు జయులుదేరుతారు. ఆయనను కేవలం భారతహైకమిషనర్ స్వదేశం లాగమనం నిమిత్తమే ఢిల్లీ వదలకుండా భారత్ నియమించేందన్న ఆరోపణను భారత విదేశాంగ శాఖప్రతినిధి ఒకరు ఖండించారు.

## పరిస్థితి పై నేడే మంత్రివర్గం చర్చ

### కలెక్టర్ల నుంచి నివేదికలు అందినట్లు

### రెవెన్యూ మంత్రి రామచంద్రారెడ్డి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 25:

రాష్ట్రంలో ఏర్పడిన వర్షాభావం పరిస్థితులపై కలెక్టర్ల నుంచి నివేదికలు తెప్పించామనీ, రేపు మంత్రివర్గం ఈ విషయాన్ని పరిశీలించి వెంటనే ప్రభుత్వం తీసికోవలసిన చర్యలను గురించి నిర్ణయిస్తుందనీ రెవెన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఇవాళ ఎత్రికా ప్రతినిధులతో చెప్పారు.

పరిపాలనా సంస్కరణల సంఘం తమ నివేదికను తయారు చేయడానికి తుది ఘట్టంలో ఉన్నదనీ, నెలాఖరుకు నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తుందనీ ఆయన చెప్పారు.

రాజకీయ బాధితులకు భూములు కేటాయించే సమస్యను, భూములు ఇవ్వగా మిగిలిన వారిసంగతి పరిశీలించడానికి తాము ప్రతి జిల్లా వెడుతున్నామని, ఇంతవరకూ గుంటూరు, శ్రీకాకుళంజిల్లాల సంగతి పరిశీలన అయిందనీ, కృష్ణా, పశ్చిమ గోదావరి; తూర్పు గోదావరి జిల్లాలు చూస్తే చాలా వరకు ఈ సమస్య తేలిపోతుందనీ, మంత్రి చెప్పారు. తెలంగాణాలో కూడా కొందరికి భూముల ఇవ్వబడినవనీ, మిగతావారికి భూములు కేటాయించే విషయంపరిశీలించబడుతుందనీ, ఆయన తెలిపారు.

## జమ్ము-కాశ్మీర్ రంగంలో 4 గురు పాక్ సైనికుల హతం

### వేర్వేరు రంగాలలో పాక్ ఉల్లంఘనల వివరాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 25:

జమ్మూ-కాశ్మీర్ ప్రాంతంలో కెరాన్,అఖ్నూర్ రంగాలలో గత 24 గంటలలోను మన సేనలతో సంఘర్షణకు పూనుకున్న పాక్ సైనికులలో నలుగురు మరణించారు.

భారత దళాలకు ఎట్టి నష్టమూ సంభవించలేదు.

కెరాన్‌కు ఈశాన్యంగా జరిగిన ఒక సంఘర్షణలో ఒక శత్రు సైనికుడు హతుడైనాడు. ఒక 303 రైఫిల్, స్టెన్‌గన్ కొంత మందుగుండు స్వాధీనమయ్యాయి.

అఖ్నూరుకు వాయవ్య దిశకు కొంచెం పడమరగా శత్రు సేన మన దళాలను చుట్టుముట్టి కాల్పులు చేయవలెనని ప్రయత్నించింది. దీనికి జవాబుగా మనసేన చేసిన ఎదురు కాల్పులకు ముగ్గురు పాకిస్తానీయులు హతులైనారు.

తాజాగా అంధుతున్న వర్తమానాన్ని బట్టి పాకిస్తాన్ సేనలు పంజాబ్ రాజస్థాన్ రంగాలలో కూడా అనేకచోట్ల మన సేనల ఆధీనంలోగల ప్రాంతాలలోకి చొచ్చుకు రావాలని చూశారు.

ఇది యిలా ఉండగా అంతరిక్ష పరిధి ఉల్లంఘనలు మొత్తం ఏడుసార్లు పాకిస్తాన్ చేసింది. పదమూడు సార్లు కాల్పులవిరమణ ఉల్లంఘన చేసింది. పదకొండు చోట్ల బంకర్ల నిర్మాణం, కందకాల త్రవ్వకం మున్నగు వాటిని చేసి ఉల్లంఘన పాక్ చేసింది.

81 మి. మి. ల ఫిరంగులతో మన స్థావరాలపై కాల్పులు చేసినట్లు ఏడు పర్యాయాలు వచ్చాయి. ఐదు చోట్ల పాకిస్తానీయ బలాలను కట్టుదిట్టం చేసుకుంటున్నట్లు గమనింపబడ్డది. ఈ వార్తలు,

(మిగితా 5 వ పేజీలో)

## జంటనగరాల్లో రేషనింగ్ విధానం

### దస్తగిర్ సిఫార్సులపై త్వరలోనే ప్రభుత్వ నిర్ణయం

(ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 25: కలకత్తా, మద్రాసునగరాలలో చట్టబద్ధమైన రేషనింగ్ అమలుజరుగుతున్న తీరుపై రాష్ట్ర రేషనింగ్ డైరెక్టర్ శ్రీ దస్తగిర్ ఖురేషి తమ నివేదికను సమర్పించారు. ఈ నివేదికను పరిశీలించి, శ్రీ దస్తగిర్ చేసిన సిఫార్సులపై ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందని విశ్వసనీయంగా తెలుస్తోంది.

జంటనగరాలలోను, విశాఖపట్టణంలోను చట్టబద్ధమైన రేషనింగ్‌ను అమలుచేయడానికి ముందు కలకత్తా, మద్రాసులలోని విధానాలను పరిశీలించేందుకు రాష్ట్రప్రభుత్వం శ్రీ దస్తగిర్‌ను పంపింది.

## పాకిస్తాన్‌లో నిధాలత

### మీకు కావలసింది ఇదిగో!

చదువు వినుట తెలిసిన ప్రతివారికి, ప్రపంచంలోని అన్నిరకాల పత్రికలు, పుస్తకాలు కొని చదవాలని ఉంటుంది. ఒకసారి రోజంతా చదివినా అందులో మనుష్యులు నచ్చే సంగతులు చాల తక్కువే ఉంటాయి. ఆ కొంచానికి అంత శ్రమపడే వోపిక లేక కొందరు, అన్నిరకాలు కొనటానికి వేలు ఖర్చుపెట్టగలిగినా చదివే తీరిక లేక కొందరు, తీరికఉన్నా, అన్నీ కొనలేక కొందరు, చదవటం మంచిదని తెలిసికూడా పూరుకోవటం జరుగుతుంది. ఈ క్రమంతా ఎవరైనాపడి, ప్రతి సంవత్సరం ఎదరెరిపిలేకుండా అన్నీ చదువుతూ, తెలుసుకొన్న మంచి విషయాలన్నీ పోగుచేసి ఒక పుస్తకంలో అచ్చువేస్తే ఎంత బాగుంటుంది ? అందునే యీ శ్రమంతా దేశసేవ ప్రచురణల సంస్థ పడి, మంచి విషయాలన్నింటిని, "తెలుసుకోదగ్గవి" అనే పుస్తకంలో సంవత్సరానికోసారి అచ్చువేస్తున్నది. పది జన్మాలలో సాధించలేని అనుభవం ఆనందం, యీ పుస్తకం ఒకసారి చదివితే వస్తుంది. అందులో అంతటి గొప్ప విషయాలుండటమే అందుకు కారణం. ఈ సంవత్సరపు "తెలుసుకోదగ్గవి" అను తెలుగు పుస్తకం వచ్చే జనవరిలో విడుదల చేయబడును. దీనివెల రూ. 10 అయినప్పటికి, మీరు యిప్పుడే ఉత్తరం వ్రాసి ఆకట్టుకొంటే వి. పి. పోస్టు ఖర్చులతోసహా రూ. 5 లకే పంపబడును. ఎన్నాళ్లు లవసరంలేదు. ఒక సంవత్సరం శ్రమతో స్వీకరించిన అందులోని అనేక అద్భుత విషయాలతో పాల్చుచూస్తే ధర లెక్కలోనిదికాదు. తయారయిన వెంటనే వెంటనే పగంధరకు మీకుకూడా ఒక పుస్తకం పంపించనని, దేశసేవ ప్రచురణలు,ఏలూరు,ఆంధ్రకు వెంటనే వ్రాయండి.

SWASTIK

## అహమ్మద్ మొహియుద్దీన్ అప్పీలు దరఖాస్తు త్రోసివేత

### ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబర్ 25:

పార్లమెంటుకు తమ ఎన్నిక చెల్లదంటూ ఎన్నికల న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై కేంద్ర ఉపమంత్రి శ్రీ అహమ్మద్ మొహియుద్దీన్ దాఖలు చేసుకున్న అప్పీల్ దరఖాస్తును త్రోసివుచ్చుతూ, ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి తీర్పు చెప్పింది. న్యాయమూర్తులు శ్రీయుతులు బి సి రెడ్డి, హెచ్. ఎ అయ్యర్ ఈ డివిజన్ బెంచ్‌లో ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వంతో కాంట్రాక్టు ఉన్నదన్న కారణంగా శ్రీ మల్లారెడ్డి అనే ఒక అభ్యర్థి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి తిరస్కరించారు. శ్రీ మల్లారెడ్డికి గల కాంట్రాక్టు కేవలం రాష్ట్ర ప్రభుత్వంతోనే గాని, కేంద్రంతో కాదని, అందువల్ల ఆయన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి తిరస్కరించటం అసమంజసంగా ఉన్నదని న్యాయమూర్తులు తమ తీర్పులో పేర్కొన్నారు. బియ్యం బాగు చేసే పనిని అజ్మాయిషీ చేసేందుకు ఈ కాంట్రాక్టు కేంద్ర ప్రభుత్వానికి లవకాశం కల్పించిందనీ, అయితే రాష్ట్ర ప్రభుత్వానికి, శ్రీ మల్లారెడ్డికి మధ్య గల కాంట్రాక్టు క్రిందనే ఈ అజ్మాయిషీ జరుగ వలసి ఉందనీ, వారు భావించారు. ఈ కాంట్రాక్టు క్రింద శ్రీ మల్లారెడ్డి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలాంటి హక్కులూ అమలు జరుపుకోలేరని కూడా తెల్పారు.

## జమ్ము-కాశ్మీర్ రంగంలో పాక్ సైనికుల హతం

### పోరువిరమణ ఉల్లంఘనలు

న్యూఢిల్లీ, అక్టోబరు 25:

జమ్మూ-కాశ్మీర్ ప్రాంతంలో కెరాన్,అఖ్నూర్ రంగాలలో గత 24 గంటలలోను మన సేనలతో సంఘర్షణకు పూనుకున్న పాక్ సైనికులలో నలుగురు మరణించారు.

భారత దళాలకు ఎట్టి నష్టమూ సంభవించలేదు.

కెరాన్‌కు ఈశాన్యంగా జరిగిన ఒక సంఘర్షణలో ఒక శత్రు సైనికుడు హతుడైనాడు. ఒక 303 రైఫిల్, స్టెన్‌గన్ కొంత మందుగుండు స్వాధీనమయ్యాయి.

అఖ్నూరుకు వాయవ్య దిశకు కొంచెం పడమరగా శత్రు సేన మన దళాలను చుట్టుముట్టి కాల్పులు చేయవలెనని ప్రయత్నించింది. దీనికి జవాబుగా మనసేన చేసిన ఎదురు కాల్పులకు ముగ్గురు పాకిస్తానీయులు హతులైనారు.

తాజాగా అంధుతున్న వర్తమానాన్ని బట్టి పాకిస్తాన్ సేనలు పంజాబ్ రాజస్థాన్ రంగాలలో కూడా అనేకచోట్ల మన సేనల ఆధీనంలోగల ప్రాంతాలలోకి చొచ్చుకు రావాలని చూశారు.

ఇది యిలా ఉండగా అంతరిక్ష పరిధి ఉల్లంఘనలు మొత్తం ఏడుసార్లు పాకిస్తాన్ చేసింది. పదమూడు సార్లు కాల్పులవిరమణ ఉల్లంఘన చేసింది. పదకొండు చోట్ల బంకర్ల నిర్మాణం, కందకాల త్రవ్వకం మున్నగు వాటిని చేసి ఉల్లంఘన పాక్ చేసింది.

81 మి. మి. ల ఫిరంగులతో మన స్థావరాలపై కాల్పులు చేసినట్లు ఏడు పర్యాయాలు వచ్చాయి. ఐదు చోట్ల పాకిస్తానీయ బలాలను కట్టుదిట్టం చేసుకుంటున్నట్లు గమనింపబడ్డది. ఈ వార్తలు,

(మిగితా 5 వ పేజీలో)

దొంగల రాణి కేసు:

## బందిపోటుముఠాపై పోలీసులదాడి

### భీకరమైన పోరాటంలో ముగ్గురు హంతకుల వధ: దొంగల రాణి అరెస్టు

### తాను దొంగల రాణిని కాననీ, గొప్ప యింటి ఇల్లాలుననీ దాఖలాలతో విచిత్ర వాఙ్మూలం

హైదరాబాద్ : గత నాలుగేళ్లుగా ఆరు జిల్లాల ప్రజలను నానా హింసలు పెడుతూ వచ్చిన బందిపోటు ముఠాపై నిన్న ఉదయం పోలీసులు దాడి చేశారు సివంగిపాడు చిట్టడవిలో జరిగిన ఈ పోరాటంలో ముగ్గురు దొంగలను పోలీసులు వధించారు ముఠా నాయకురాలు రాణిమాత్రం పట్టుబడింది.

ఈ రాణిముఠాను వెంటబెట్టుకుని పూళ్ళలోకి వచ్చి నాట్యాలుచేసి, ప్రజలను ఆకట్టేదని—ఆ సమయంలో పటేలావాళ్ళ ఇళ్లలో జొరబడి దోచుకునేవారనీ, దోపిడీ మగిసిందని సంకేతం రాగానే రాణి నాట్యం ఆపి పారిపోయేదని చూచినవారు చెప్పారు. గ్రామ మునసబు ఆమెను గుర్తుపట్టారుకూడ. ఏడాదిక్రితం తనచే బాకుతో పొడిచి పారిపోయిందని చెప్పాడు.

కాని ఆనర్తకి మాత్రం — తాను దొంగను కాననీ, తనకి ముఠాలోగాని వారి దోపిడీలోగాని ఎటువంటి సంబంధం లేదని పోలీసులకు వాఙ్మూలం యిచ్చింది. అంతేకాదు తాను ఈ నగరంలోని సుప్రసిద్ధ న్యాయవాది వేణుగోపాలరావుగారి భార్యనని చెప్పింది అందుకు నిదర్శనంగా ఆ కుటుంబం గురించిన వివరాలను చెప్పింది. ఆ యింట్లో ఏ మూల ఏ ముచ్చటో వల్లించింది

ముమ్మూర్లా రాధాదేవి పిలిచే రాణి వేణుగోపాలరావుగారి భార్య రాధాదేవి కొద్ది రోజుల క్రితమే చనిపోయిన విషయం ఆ పట్టణంలో అందరికీ తెల్సినదే

అయినా ఈ దొంగలరాణి మాత్రం రాధాదేవి చనిపోలేదనీ, తానే ఆవిడనీ వాదించింది. నిన్నరాత్రి న్యాయవరగారు, ఆయన తల్లి, ఆ యింటి నౌకర్లు అవేరు జాతి విభ్రాంతులయి రాధాదేవివలెనే వుందని వారు కూడా అప్పుకోకపోవడం

ఇప్పుడు ఆమె రాధాదేవి కాదని నిరూపిస్తేనప్ప దొంగగా విచారణచేసి దండించడానికి వీలులేని విచిత్రపరిస్థితి ఏర్పడిందనీ అధికారులు, న్యాయవాదులూ చెప్పారు

(సశేషం — రేపు)

పాలసీ పోయింది

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (1956 జీవిత బీమా కార్పొరేషన్ చట్టంక్రింద స్థాపించబడినది) మచిలీపట్నం డివిజను.

గుండా పుల్లయ్య జీవితముపై మచిలీపట్నం డివిజన్ ఆఫీసు వారిచే జారీచేయబడిన నెం. 12925501 అండ్ 12923214లు గల పాలసీలు పోయినవని తెలుపబడినందున ఈ తేదీ లగాయితు ఒక నెలలోగా మార్కెట్టి అక్షేపణలు చేరనిచో దూప్లికేటు పాలసీ జారీచేయవలసునని ఈ ప్రకటనద్వారా తెలియజేయడమైనది

మచిలీపట్నం, 25—10—65 } T S కృష్ణమూర్తి, M A, F C I I సీనియర్ డివిజనల్ మేనేజరు.

వైద్యము

రిజిష్టర్డు చిత్రకూటకొండమూలిక 9—11—65 పూర్ణిమ నాడు పాలపాయసం (క్షీరం)తో తీసుకుంటేఉబ్బసం, రొమ్ముపడిశం, దగ్గు, పూపిరాడకపోవడం మొదలైనవి నివారణ మగును జాబులు ఇంగ్లీషులో వ్రాయండి. Manager Shri Mahatma Nagababa, Ayurvedashram, P.O. Chitrakot. U.P.

టైపింగ్

వెంకు 120 రు. నుండి 220రు. జీతములు గల టెలిఫోను ఆపరేటర్లనను, టెలిగ్రఫిస్టులగను, సిగ్నలర్లుగను, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లుగను, P, U. C; H. S. C, S S L C and Matric Passed or failed (Boys & Girls) కు శిక్షణ యివ్వబడును 1రు.ఎం.ఒ. పంపిన ప్రాస్పెక్టస్ అండ్ అప్లికేషన్ ఫారము అడ్మిషనుకు పంపబడును. Principal, B.T. and T. T. College Brodipet Guntur-2 (Regd. By Govt)

ది నిజామాబాద్ డిస్ట్రిక్టు రైస్ & గ్రైన్ సిండికేట్ లిమిటెడ్, నిజామాబాద్ (ఆ.ప్ర.)

(1956 కంపెనీల చట్టంక్రింద రిజిష్టరు చేయబడినది)

18—8—65వ తేదీన డైరెక్టర్ల బోర్డుయొక్క తీర్మానం ప్రకారం ఈ కంపెనీ డైరెక్టరు గారైన శ్రీ వి.డి. షాను 18.8.65 తేదీనుండి ఈ కంపెనీయొక్క మేనేజింగ్ డైరెక్టరుగా నియమింపబడిరని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

బోర్డుయొక్క ఆర్డరుతో మేనేజింగ్ డైరెక్టరు.

షేర్ హోల్డర్లందరకు :

తంతి అండ్ తపాలాశాఖ

శ్రీకాకుళంలో రిపీటరు స్టేషన్ భవనము కట్టుటకు సీల్డ్ టెండర్ రేటు కొండర్పు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, సివిల్ డివిజన్ (పి అండ్ టి) సుల్తాన్‌బజారు, హైదరాబాద్—1 వారిచే 10—11—1965 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు కోరబడుచున్నవి.

అంచనా విలువ : రు. 42,765 — టెండరు ఫారములు జారీచేయుటకు ఆఖరితేదీ 8—11—65. ఇతర వివరములకు: 20—10—65మరియు27—10—65 తేదీల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడగలము.

D A-6 391)/65

పాలసీ పోయింది

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (1956 జీవితబీమాకార్పొరేషన్‌అక్టు క్రింద స్థాపించబడినది.) మద్రాసు డివిజను

కాకర్ల సదాశివపెట్టి జీవితముపై జయ భారత్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌వారిచే జారీచేయబడిన నెం. 97111130 గల పాలసీ పోయిందని తెలుపబడినందున ఈ తేదీ లగాయతు ఒకనెలలోగా మార్కెట్టి అక్షేపణలు చేరనిచో డూప్లికేటు పాలసీ జారీచేయబడునని ఈ ప్రకటనద్వారా తెలియజేయడమైనది.

మద్రాసు, 15.10.65 } కె. ఎస్. రామమూర్తి, డివిజనల్ మేనేజరు.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

R. O. C. No S 1-4437/64 Dated 18—10—65

అప్లికేషను నోటీసు

బళ్లారి టౌనులో బ్రాహ్మణ వీధియందు 19/11 వార్డు (పాత నెంబరు226) నెంబరుగల తిరుమల తిరుపతి దేవస్థానమువారి ఇల్లు, టి.టి.డి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచే గాని లేక అసిస్టెంటు కమిషనరు వి.హెచ్.ఆర్. అండ్ సి.ఇ. అనంతపూరు వారిచేగాని పై ఇంటి అవరణములో 16.11.65 దేదీన మ. 3 గంటలకు బహిరంగ వేలములో విక్రయింపబడును. పాటలో పాల్గొనగోరువారు. పాట యందు పాల్గొనుటకు అర్హత సాంపుటకై రు 100/- ధరావత్తు సొమ్ముక్రింద సేలు ఆఫీసరు గారిపద్ద చెల్లించవలెను. ఈ అమ్మకము లగిన అధికార్ణ అమోదమునకు లోబడి జరుపబడును. ఏ కారణము తెలుపకనే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, హెచ్చు పాటగాని, లేక సరి పాటనుగాని నిరాకరింపవచ్చును. పాట కొట్టి వేయగానే హెచ్చు పాటదారు తన పాట మొత్తములో (1/4) నాలుగవ వంతు చెల్లించి మిగిలిన మొత్తమును అతని పేర పాట అయినదని తెలుపబడిన 3 దినములోగా చెల్లించి సేలు డీడ్ వ్రాసుకొనుటకు [illegible] బిడ్డియర్ స్టాంపులు ఖర్చుతో [illegible] ఖర్చులున్ను అమ్మకమునాడే [illegible] సేలుయొక్క ఇతర షరతులు, అమ్మకము జరుపబడు సమయములో తెలుపబడును.

తిరుపతి 18—10—65 } కె. ఉమాపతి, [illegible] ఆఫీసర్.


# రాష్ట్రంలో నూతన పొదుపు పథకం

## ముఖ్యమంత్రి ప్రకటన: నవంబర్ ఒకటినుండి అమలు జరిగే సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, అక్టోబరు 25 :

రాష్ట్ర ప్రజలలో పొదుపురీతిని ప్రోత్సాహించేందుకు ప్రభుత్వం ఒక పొదుపు పథకాన్ని అమలుజరుపవలసినదిగా యోచిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రకటించారు.

ముఖ్యమంత్రి నిధిని నేటితో ముగించిన సందర్భంలో జరిగిన సమావేశంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ, పై విషయం వెల్లడి చేశారు.

రాష్ట్రప్రజల రక్షణసంఘ కార్యవర్గం యిటీవల జరిపిన సమావేశంలో ముఖ్యమంత్రి నిధిని ముగింపు చేయాలని నిశ్చయించారు.

పొదుపు పథకం విషయమై ముఖ్యమంత్రి వివరిస్తూ, నెలకు 500 రూపాయలు పైబడి ఆదాయం వచ్చేవారు తమ ఆదాయంలో 5 శాతం, వెయ్యిమంది 15 వేల రూపాయలు ఆదాయం వచ్చేవారు 7½ శాతం, 15 వేల పైబడి ఆదాయం వచ్చేవారు తమ ఆదాయంలో 10 శాతం యీ పథకంక్రింద పొదుపు చేయవలసి వుంటుందని అన్నారు.

ఒకరోజు ఆదాయం రక్షణనిధికి వెండేటట్లు వున్న వుద్యోగు లందరికీ యీ పథకం వర్తింపచేయబడుతుంది. ఈరీతిగా పొదుపు చేసిన సొమ్మును 5 సంవత్సరాలలోగా తీసుకొనరాదు. ఉద్యోగులు పొదుపుచేసిన మొత్తంతో సమానమైన సొమ్మును యజమానులు 'రిజర్వుఫండుగా' ఏర్పాటుచేసి వుంచాలి.

సాధ్యమైన పథకంక్రిందకు కాంట్రాక్టరులు, భూకామందులు, నాల్గవతరగతి ఉద్యోగులు రావలసిగూడ ముఖ్యమంత్రి సూచించారు.

ఈ విధాలుగా స్వచ్ఛందంగా జరగాలనీ, దేశరక్షణనిధి పేరుమీద ఎవరో వసూలు చేయరాదని ప్రభుత్వం అనుమతించినవారు, వెంటనగరాలలో గాలీసు కమిషనర్ అనుమతి యిచ్చినవారు, జిల్లాలలో కలెక్టరు అనుమతి యిచ్చినవారు యీ మొత్తాలను వసూలు చేయవచ్చునని యీ సమావేశంలో నిర్ణయం తీసుకొన్నారు.

నవంబర్ ఒకటినాటికల్లా యీ కొత్త పొదుపు పథకం సిద్ధంచేయాలని నిర్ణయించారు.

## గురుదేవ్ సింగ్ సాహసగాథ

శ్రీనగర్, అక్టోబరు 22: పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో అద్వితీయ శౌర్యసాహసాలు ప్రదర్శించిన మన జవాన్లలోపరమ చక్ర బహుమతి పొందిన లెఫ్టినెంట్ హవల్దార్ గురుదేవ్‌సింగ్ ఒకడు. పాకిస్తాన్ సాయుధమూకలను పంపుతున్న మార్గాలను మూసివేయటానికి, మనదళాలు కాశ్మీర్‌పాలు విలమణ రేఖ దాటవెళ్లినప్పటి సంఘటనలో అతను నాయకుడు.

అత్వాల్ రంగంలో ఒక బలమైన పాకిస్తానీ స్థావరాన్ని పట్టుకోవలసిందిగా, ఆగస్టు 24 న, మన దళాలు చెందిన ఒక కంపెనీకి అదేశాలివ్వబడినాయి. మన జవాన్లు పురోగమించటంతోపాటు బాహాబాహిగా తీవ్రమైన పోరాటం ప్రారంభమైంది.

శత్రుదళాలకన్నా మనవారు సంఖ్యలోతక్కువగా ఉన్నారు. మన జవాన్లు శత్రులకిడికి నడిగి నుగ్గు నుగ్గు అయిపోయే ప్రమాదం గోచరించింది. లెఫ్టినెంట్ హవల్దార్‌గురుదేవ్ సింగ్ అది గమనించాడు. తన విభాగాన్ని హుటాహుటిన ముందుకు ఉరికించి, శత్రు స్థావరం పై ప్రళయభయంకరంగా అగ్నివర్షం కురిపించటం ప్రారంభించాడు.

పోరులో వీరులు గాయాలు తప్పవు. శత్రువు విసిరిన చేతి బాంబు తునకలకు అతని ఎడమ చేయి బాగా గాయపడ్డది. అయినా గురుదేవ్‌సింగ్ తన పోరాటం మానలేదు. మిగిలిన ఒక్క చేతితోనే కాల్పులు జరుపుతూ అతను ముందుకు సాగాడు. మన జవాన్లు శత్రువుల పని పట్టించి, అగ్రగామి స్థావరం చేరుకున్న గురుదేవ్‌ను కాపాడుకున్నారు.

ఆ తర్వాత జరిగిన, ముఖ్యదాడిలో కూడా గురుదేవ్‌సింగ్ పాల్గొన్నాడు. డ్యూటీన్నేటికి కట్టు కట్టుకుని, ఒక్క చేతితనే స్టెన్ తుపాకితో కాల్పులు జరుపుతూ, గాయపడ్డ చేతితో చేతిబాంబులు విసురుతూ అతను ముందుకు సాగాడు.

గురుదేవ్‌సింగ్, ఒక బంకర్‌నుంచి మరొక బంకర్‌కు పురోగమించాడు. అతని చేతనున్న స్టెన్ తుపాకి పిస్తాలు అంతటి తేలిక అయిపోయింది. శత్రువు దెబ్బల్లో తగిలిన గాయం అతని శరీరాన్ని ఎలా బాధిస్తున్నా తన తోటివారు శత్రు స్థావరం పై అధిపత్యం సంపాదించి, శత్రువు ప్రతిదాడి ప్రమాదం లేదని రూఢి అయిందాక, తనక్కడనుంచి పంపించి వెయ్యటానికి అతను అంగీకరించలేదు.

పంచాయతీ సమితి, పాన్నూరు

టెండరు నోటీసు

Ref 2096/65 తేది 20-10-65

పాన్నూరు పంచాయతి సమితిలోగల మహిళా మండలులకు కుట్టుమిషన్లు సప్లయి చేయటకు పాన్నూరు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరువారిచే ది. 30—10—65 సాయంత్రం 5 గం.వరకు టెండర్లు స్వీకరించబడును. టెండర్లు దాఖలుచేయువారు సదరు కుట్టు మిషనుయొక్క ఖరీదు పూర్తి వివరములతో తమ ఫీసును చెల్లించి [illegible] చేయవలసియున్నది.

(సం) వైయల్ నరసింహం, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్.

## నెల్లూరు థర్మల్ కేంద్రంలో పేరోల్ సేవింగ్స్ పథకం

నెల్లూరు, అక్టోబరు 25: రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టం తానుపిళ్లై నెల్లూరు థర్మల్ విద్యుత్ కేంద్రంలో దిన్న పేరోల్ సేవింగ్స్ పథకానికి ప్రారంభోత్సవం జరిపారు.

థర్మల్ కేంద్రం తాలూకు సుమారు 350 మంది ఉద్యోగులు ఈ పథకం క్రింద సభ్యత్వం పొంది నెలకు రు 5 నుంచి రు 20 వరకూ క్యుములేటివ్ సేవ్ డిపాజిట్‌లు చేయడానికి అంగీకరించారు.

విద్యుత్ కేంద్రం సూపరింటెండింగ్ ఇంజినీర్, గవర్నర్ వెంట ఉండి కర్మాగారాన్ని చూపించారు.



ఇటీవల జిల్లా భారత్ యువక్ సమాజుచే అనంతపురంలో నిర్వహింపబడిన "రాయలసీమ యువజన సమ్మేళన"లో ప్రారంభోపన్యాసం చేస్తున్న కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య.

## భారత్, పాక్‌ల సయోధ్య

### బి. కె. నెహ్రూ వివరణ

న్యూయార్క్, అక్టోబర్ 24 : భారత దేశంలో తమదేశం నాలుగోవంతు అనీ, భారత సమైక్యతను విచ్ఛిన్నం చేయడంద్వారాగాని, విదేశాలనుంచి ఎటువులెచ్చుకున్న శక్తితోగాని యీ భవుగోళిక మాత్రాన్ని మార్చేందుకు ఆశించలేనీ పాకిస్తాన్ గుర్తించినవాడే మాత్రమే భారత్, పాకిస్తాన్‌లు శాంతియుతంగా సహజీవనాన్ని జీవించగలవని అమెరికలోని భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ నిన్న ఇక్కడ చెప్పారు.

ప్రపంచ వ్యవహారాల సెయింట్‌లూయి మండలి సమావేశంలో శ్రీ నెహ్రూ మాట్లాడుతూ పైరీతిగా అన్నారు.

భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రను, కాశ్మీర్ సమస్యను ఆయన వివరించారు. జాతీయోద్యమంతో సమాన భాగస్వామ్యం పొందడానికి స్వాతంత్ర్యానికిముందు ముస్లింలీగ్ చేసిన కృషిని, శ్రీ జిన్నా మాటలలో 'పురుగులు కొట్టివేసిన, శిథిలమైపోయిన పాకిస్తాన్' నిర్మాణాన్ని, ఉభయ దేశాల మధ్య తారతమ్యాన్ని తొలగించాలని ఆయన తీసికొన్న ప్రతిపాదనలకు భారతదేశానికి వ్యతిరేకంగా విదేశాల సహాయం పొందడానికి పాకిస్తాన్ సాగిస్తున్న నిరంతర కృషినికూడా శ్రీ నెహ్రూ వివరించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు : "భారత ప్రాంతం తమదేనని పాకిస్తాన్ కోరడానికి కాశ్మీర్ ప్రారంభం మాత్రమేకాని, ఆఖరు విషయం కాదు. దీనికి సంబంధించి యింకా అనేక కోర్కెలు ఉన్నాయి. ఈ పరిస్థితులలో భవిష్యత్తు ఏమిటి ? ఉభయ దేశాలు పోరుగున ఉండటంవల్ల శాంతియుతంగా జీవించడం అలవర్చుకోవాలి. భారతదేశంలో తమదేశం నాలుగోవంతు మాత్రమేననీ, భారత సమైక్యతను విచ్ఛిత్తి చేయడంద్వారాగాని, విదేశాల నుంచి ఎరువులెచ్చుకున్న శక్తితోగాని ఈభవుగోళిక సత్యాన్ని మార్చడానికి ఆశించలేదనీ పాకిస్తాన్ గుర్తించినవాడే శాంతి ఏర్పడుతుంది. ఈ పంగతిని పాకిస్తాన్ ఇదివరకే ఎప్పుడో గుర్తించి ఉండవలసింది. పాకిస్తాన్ దురుద్దేశాన్ని పూర్తిగా అపోహపడి, శక్తిలో భారతదేశానికి తాము కూడా సమానమే అన్న భ్రమను పాకిస్తాన్‌కు ఆమెరికా కలిగించియుండబోతే ప్రస్తుతయుద్ధం వచ్చియుండేదికాదు.

"కమ్యూనిస్ట్ చైనాతోగల పొత్తును కూడా పాకిస్తాన్ విడనాడాలి. చైనా భారత దేశానికి శత్రువు. తన సిద్ధాంతాలను, అధికారాన్ని విస్తరించజేయాలన్న ఉద్దేశంతో భారతదేశాన్ని బలహీనపరచాలని ఆ దేశం కూడా చూస్తోంది. మనంపట్ల మూడ విశ్వాసాన్ని కూడా పాకిస్తాన్ విడనాడాలి. లేదా కనీసం అల్పసంఖ్యాకవర్గాలవారిని హింసించడం, భారత ముస్లింలకు తామే రక్షణ అన్న సిద్ధాంతాన్ని ప్రచారం చేయడం మానే, విధంగానయినా తన విధానాన్ని మార్చుకోనీ పొరుగుదేశ వ్యవహారాలలో జోక్యం చేసుకోకూడదు. ఈ మార్పులు రావడానికి చాలా కాలం పడుతుంది. కాని యీ మార్పులు వస్తే, కాశ్మీర్ సమస్య దానంతట అదే అదృశ్యం అవుతుంది. ఎందువల్లనంటే యీ విధానంవల్లనే యీ సమస్య ఉత్పన్నమైంది.'

—:o:—

## డాక్టర్ కె.ఎల్. రావు ఆంధ్ర పర్యటన

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 25: కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, ఈ నెల 27 వ తారీఖున కొత్తగూడెం వెళ్లి అక్కడి జల విద్యుత్ కేంద్రాన్ని పరిశీలిస్తారు.

అక్టోబరు 28 వ తేదీన భద్రాచలం వచ్చి, వరంగల్‌లోని ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల సమక్షంలో ప్రసంగిస్తారు.

అదే సాయంత్రం హైదరాబాదు చేరుకుని శుక్రవారం వెళ్లవారు జామున నాగార్జునసాగర్ చేరతారు. ఆ సాయంత్రం విజయవాడ వెళ్లి అక్టోబరు 30 న విజయవాడలోనే ఉంటారు.

అక్టోబరు 31 న మద్రాసు బయలు దేరతారు.

# భారత్‌కు సహాయం

## అమెరికాకు ఛైర్మన్ వాల్టర్ హెచ్చరిక

వాషింగ్టన్, అక్టోబర్ 24 : భారత దేశానికి భవిష్యత్తులో ఇచ్చే సహాయానికి కఠినమైన రాజకీయ షరతులను విధించరాదనీ, అలాచేసే పక్షంలో ఆ సహాయం లేకుండా స్వశక్తిపైనే నిలబడాలని భారత దేశం నిశ్చయించుకొనవచ్చునని అమెరికాను ఢిల్లీలోనిఅమెరికా రాయబారి (కాన్స్టెబుల్స్ సలోత్కంగా హెచ్చరించారు.

అమెరికా ప్రజా ప్రతినిధుల సభకుచెందిన విదేశసహాయం కేటాయింపు సంఘం సభ్యులు శ్రీ లాంగ్‌కు శ్రీ బవుల్స్ వ్రాసిన లేఖలో పై రీతిని పేర్కొన్నారు. శ్రీ లాంగ్ డెమొక్రాట్ సభ్యుడు. ఈయన భారతదేశానికి రావాలని అనుకుంటున్నట్లు తెలిసిన తర్వాత, ఆయనకు బవుల్స్ ఈ లేఖ వ్రాశారు.

నేడు భారతదేశం ఆత్మవిశ్వాసంతో ఉన్నదంటూ శ్రీబవుల్స్ తమ లేఖలో ఇలా పేర్కొన్నారు : "గత కొంత వారాలలోను దేశంలోని ఆసాధారణ సమైక్యతకు భారత దేశం గర్విస్తోంది. ఎలాంటి పరిస్థితులలోను మతకలహాలు ప్రబ్బరిల్లకపోవడం కూడా ఆ దేశానికి గర్వకారణం. పాకిస్తాన్ సైనికులలో భారత సైనికులు ముఖాముఖి పోరాటం జరుపలేదని ప్రతివారూ వూహించారు. కాని ఈ వూహలు తారుమారు అయినందుకు ఆ దేశం గర్విస్తోంది.

"ఆదేశ—అమెరికా, లేదా సోవియెట్ సహాయం, సమర్థత విషయంగాగల అస్థిరతను భారతదేశంచేత కాశ్మీర్ సంఘర్షణ బాగా గుర్తింపజేసింది. ఈ పరిస్థితులలో అవసరమైతే ఎవరి సహాయమూ లేకుండానే ముందుకు పోవాలని భారతదేశం నిశ్చయించుకొంది.

"అమెరికా సహాయానికి సమంజసమైన ఆర్థిక షరతులను అమోదిస్తామని భారత దేశం స్పష్టంచేసింది. తమ దేశశ్రేయస్సుకు ఉన్నంగా ఉండే చర్యలను తీసుకోవాలని రాజకీయ షరతులు బత్తడిచెస్తాయనీ, అందువల్ల ఎలాంటి రాజకీయ షరతునూ తాము అమోదించేది లేదని ఆ దేశం ఘనరుద్ఘాటించింది.

"దీనితోడు, ఇటీవలి సంఘటనలవల్ల చైనాపై భారతదేశానికిగల అనిశ్వాసం రెట్టింపు అయింది. చైనా నిస్తరణ కార్యక్రమాన్ని ప్రభావితంచాలన్న కృతనిశ్చయం కూడా ద్విగుణీకృతం అయింది. కొన్ని ఆఫ్రికా ఆసియాదేశాలలో నిరుపయోగికరంగా ఉన్న పొత్తులను గురించికూడా భారతదేశం సమగ్రాత్మక దృష్టిలో సరిచేసుకోవడం ప్రారంభించింది.

"అయితే అమెరికాపట్ల భారతదేశంలో నున్నాభిప్రాయం పెంచగానో ఇంకానో ఉంది. ఈ విధమైన మనం సమయోగించుకుని భారతదేశంలో మన దీర్ఘకాల ప్రయోజనాల దృష్ట్యా మన విధానాలను క్రమంగా జరుపుతూ చేసుకొంటే, ఉభయదేశాల మధ్య మన్నికైనదీ, ప్రయోజనకరమైనదీ సంబంధాలు ఏర్పడగలవు.

## ఎగువసీలేరు ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం

### శ్రీ జె. వి. నరసింగరావు వెల్లడి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు24

ఎగువసీలేరు ప్రాజెక్టుకు సంబంధించిన ఎరికి రాలు గల ఒక నౌకను పాకిస్తానీయులు కరాచీలో నిర్బంధించడం వల్ల, ఆ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి కావడం కొంత ఆలస్యం కావచ్చునని రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగరావు ఇక్కడి తెలియజేశారు.

శ్రీ నరసింగరావు తమ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, ఎగువ సీలేరు విద్యుత్ కేంద్రానికి అవసరమైన "స్టేటర్", "గవర్నర్"లు "గార్డెన్ ఆఫ్ కరాచీ" అనబడే ఆ నౌకలో ఉన్నాయని, భారతదేశానికి పన్నుండగా కరాచీరేవులో దానిని నిర్బంధించడం జరిగిందని చెప్పారు.

రామగుండం విద్యుత్‌కేంద్రానికి కావలసిన వాయువులు, రసాయనాలను తీసుకొనివస్తున్న యుగోస్లావ్ నౌకను, విద్యుత్ వాహకమార్గాల సర్క్యూట్ బ్రేకులుగల 27 పెట్టెలతో ఉన్న పోలిష్ నౌకనుకూడా పాకిస్తానీయులు నిర్బంధించారని ఆయన అన్నారు.

కొత్తగూడెం విద్యుత్‌కేంద్రానికి సంబంధించిన నిర్మాణసామగ్రి (బ్రిటన్‌నుంచి వస్తున్నది) ఈ మూడు నౌకలలో ఉన్నదని కూడా ఆయన తెలిపారు.

ఈ సామగ్రిని భారతదేశం చేరేవరకు బ్రిటన్‌దిగానే సరిగణించాలని, చెల్లింపుల విషయంలో భారత్‌కు ఎలాంటి బాధ్యతఉండదని శ్రీలంకేరకు బ్రిటన్‌తో ఒప్పందం కుదుర్చుకొన్నామని, అందుచేత దానిగురించి భయపడవలసిన అవసరంలేదని ఆయన చెప్పారు.

నౌక వచ్చేవరకు ఆగకుండా, తగిన ఇతర సామగ్రిని వినియోగించి ప్రాజెక్టుల నిర్మాణాన్ని యథావిధిగా జరుపుతామని ఆయన అన్నారు.

శ్రీ నరసింగరావు ఇంకా ఇలా అన్నారు !

"రాష్ట్రంలో విద్యుచ్ఛక్తికి గిరాకీ నానాటికి సరఫరాను మించిపోతున్నది. 1965 మార్చి నెలాఖరు నాటికి రాష్ట్రంలో 5381 గ్రామాలను విద్యుదీకరణ చేయడం జరిగింది. విద్యుచ్ఛక్తి అవసరాలను సంస్థ గుర్తించింది. ఉత్పాదక కేంద్రాలను స్థాపించడం ద్వారాను, విద్యుత్ వాహక మార్గాలను నిర్మించడం ద్వారాను ఈ అవసరాలను తీర్చాలని సంకల్పించాము.

"అధికోత్పత్తికి వీలుగా వ్యవసాయ పనులకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడం, హరిజన వాడలను విద్యుదీకరణ కావించడం, స్మాల్—వోవర్ పథకాలను అమలు జరపడం వంటివి మా ప్రస్తుత కార్యక్రమాలలో వున్నాయి.

"ఈ ఏడాదికి సంబంధించిన కార్యక్రమాలను అమలు జరపడానికి ప్రస్తుతం జారీ చేసిన బాండ్లు ఎంతో ముఖ్యమైనవి. విద్యుచ్ఛక్తి సంస్థకు చెందిన 1965—66 పెట్టుబడి కార్యక్రమం 23 కోట్ల రూపాయల మేరకు వున్నది. ప్రస్తుతం జారీ చేయబడిన బాండ్లకు సంబంధించినంతవరకు పెట్టుబడులు పెట్టేవారి మద్దతు లభించగలదని ఆశిస్తున్నాము".

—:o:—

## తిరుచునాపల్లిలో ఆయుధ కర్మాగారం

### వచ్చేయేడు ఉత్పత్తి ప్రారంభం: శ్రీ థామస్ ప్రకటన

ఎర్నాకులం, అక్టోబరు 24: తిరుచునాపల్లిలో నెలకొల్పుతున్న చిన్నరకం ఆయుధ కర్మాగారం ఉత్పత్తి నిర్ణీత కార్యక్రమాన్ని సాధ్యం వచ్చే సంవత్సర మధ్యలో ప్రారంభమవుతుందని రక్షణ సామగ్రుల ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ ఎ. యమ్. థామస్ నేడిక్కడ ప్రకటించారు.

1962 లో చైనీస్ దురాక్రమణ అనంతరం దేశంలో కొత్తగా నిర్మాణం ప్రారంభించిన నాలుగు ఆయుధాల ఫ్యాక్టరీలలో ఇది ఒకటి.

—:o:—

## నాలుగు భారత్ వాణిజ్య నౌకల గల్లంతు

బొంబాయి, అక్టోబర్ 24—సౌరాష్ట్ర తీరమునుంచి నెలరోజుల క్రితం సర్జియస్ ఆఫ్ లేపు పట్టబడైన బ్రాకు బయలుదేరి వెళ్లిన ఆయిదు భారత వాణిజ్య నౌకలలో నాలుగు కనబడడంలేదని నౌకా వాణిజ్య పర్యవేక్షకుడు ఒకరు వెల్లడించారు.

"హామీ" అనే ఒక నౌక మాత్రం బ్రాకు వద్ద వున్నది. రవాని, సాదికి, నర్గీసు సాగర్, ఖదాన్‌పాషా అనే మిగిలిన నౌకల జాడ తెలియవలసిందిగా నౌకా వాణిజ్యపర్యవేక్షకుడు భారత ప్రభుత్వం నౌకాదళానికి సందేశం పంపించారు. ఈ నౌకలలో 50 మంది నావిక సిబ్బంది గలరు.

## కృష్ణా జిల్లా టీచర్లగిల్డు

### ఉభయవర్గాల మధ్య రాజీ

బందరు, అక్టోబర్ 25 : కృష్ణాజిల్లా టీచర్లు గిల్డులో ఏర్పడిన "ప్రతిష్టంభన" పరిష్కారానికి, ఉపాధ్యాయ ఉద్యమం పక్షమత్యానికి దోహదమివ్వడానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాజకీయాలకు అతీతంగా కృషిచేసే అవకాశం కల్పించడానికి కృష్ణాజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావుగారిని మధ్యవర్తిత్వం వహించవలసినదిగా కోరుతూ గిల్డు అధ్యక్ష పదవులకు రాజీనామాలు ఇచ్చినట్లుగా క్రీయులు కోనేరులోకేశ్వరరావు, తూమాటి కోటేశ్వరరావుగార్లు ఒక సంయుక్త ప్రకటనచేశారు. సమైక్యతకు అడ్డు మరి లేకుండా తొడ్పడాలని ఉపాధ్యాయ సోదరులకు విజ్ఞప్తి చేశారు.

కృష్ణాజిల్లా టీచర్లు గిల్డు వ్యవహారాలలో ఈ ఏడాది కొన్ని అవాంఛనీయ పరిస్థితులు ఏర్పడిన విషయం పాఠకులకు విదితమే.

ఉభయవర్గాల మధ్య రాజీ సాధనకు ఆంధ్రప్రదేశ్ టీచర్లు యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ కొత్త రాజబాబయ్య, "తెలుగు విద్యార్థి" సంపాదకులు శ్రీ కొల్లూరి కోటేశ్వరరావుగార్లు కృషి చేసినట్లు తెలుస్తున్నది.

కృష్ణాజిల్లా టీచర్ల గిల్డులో కొత్త కార్యవర్గాన్ని ఉభయుల మధ్య రాజీ పద్ధతిని జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావుగార్లు త్వరలో నియమించగలరని తెలుస్తున్నది. (స్వ.వి.)

—:o:—

## పశ్చిమబెంగాల్ ఆహారవిధానం అమోదం

కలకత్తా, అక్టోబర్ 24 : కేంద్ర ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేన్ మధ్య జరిగిన సమావేశంలో రాష్ట్ర ఆహార విధానాన్ని అమోదించినట్లు తెలుస్తోంది.

ఈ రాష్ట్రానికి లోటువచ్చే ఆహార ధాన్యాలను కేంద్రం సంపగలదని శ్రీ సుబ్రహ్మణ్యం హామీ ఇచ్చినట్లుకూడా తెలుస్తోంది. విశాఖపట్నం చేరవలసిన ఒక ఆహారధాన్యాల నౌకను కలకత్తాకు మళ్లించడరిచారు. పైగా ఒరిస్సా సంజాబలనుంచి బియ్యం సరఫరా ఏర్పాట్లు చేశారు.

# * * ఆకాశవాణి * *

[ తెలుగులో వార్తలు ఉ॥ 7: మ॥ 1.50: సా॥ 7. ఆంగ్లంలో వార్తలు ఉ॥8: మ॥ 1.30 సా॥ 6: రా॥ 9 ]

బుధవారం: అక్టోబరు 27

### హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6.30 సుప్రభాతం 6.45 భక్తి రంజని 7.15 లలిత సంగీతం 7.30 వి. సరోజనీదేవి 7.45 ఇయార్ 8.30 క్లారినెట్.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళాసమాజం 2.20 ఇయార్

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలితసంగీతం 6.05 సర్వజన మ. 6.25 ప్రస్తుతాంశం 6.30 వ్యవసాయిక పదంగాలు 7.15 దీక్ష, భక్తి 7.30 చిత్రసీమ 7.45 కాంచక్రం 8.00 నాటిక 9:50 ఇయార్ 10.35 జనగణమన.

### హైదరాబాద్-బి

కడప (265.5 మీటర్లు)

విశాఖపట్నం (322.6 మీటర్లు)

సా. 5.30 నుండి రా. 9.30 వరకు

ఉ. 6.30 ఎ వరె 8.00 ఎ వరె 11.45 బి. సరోజినీదేవి.

మ. 12:30 ఎ వరె 2.00 బి. సరోజినీదేవి.

సా. 5.30 ఎ వరె 7.15 ఎ వరె 9.45 క్లారినెట్ 10.35 జనగణమన.

### విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6.30 శుభోదయం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 హైదరాబాద్‌వరె 7.30 సంగీత శ్రవణ 7.45 వేణువు 8.30 ఎస్. పద్మ, సి.సి. కౌసల్య.

మ. 11.45 వార్తలు వ్యాఖ్యలు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళాసమాజం 1.30 ఫిల్మ్ సంగీతం.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 హైదరాబాద్ వరె 6.30 వ్యవసాయిక విషయాలు 7.15 విశేషాలు 7.30 దేవనాగరి 7.40 ఈ నెల పాట 7.45 లలిత సంగీతం 8.00 తారాబాయ్ 8.30 ఫిల్మ్ సంగీతం 8.45 వాద్యబృందం 9.50 వి. లక్ష్మి 10.00 డొక్కా శ్రీరామమూర్తి 10.35 జనగణమన.

### మద్రాస్-ఎ

(416.7 మీటర్లు)

ఉ. 6.00 మంగళగానం 6.05 లత్. శ్రీనివాసన్ 6.45 తుదిప్పాదగల్ 7.00 వయొలిన్ త్రయము 7.15 త.వా. 7.30 సంగీ

# రాష్ట్ర వార్తలు

## మరమగ్గాల సమస్య

### శ్రీ సంజీవయ్య వివరణ

విజయవాడ, అక్టోబరు 24: భారత ప్రభుత్వం ఇంటివరకు మరమగ్గాలపై అశోక మెహతా సంఘం చేసిన సూచనల విషయంలో యే నిర్ణయమూ చేయలేదని, కేంద్ర కార్మికమంత్రి శ్రీ సంజీవయ్య, ఆంధ్ర ప్రదేశ్ చేనేత పనివారల సంఘం సాధారణ కార్యదర్శికి పంపిన ఒక వర్తమానంలో తెలియచేశారు.

అక్టోబరు 9 న కొన్ని పత్రికలలో ప్రభుత్వం అశోకమెహతా సూచనలను కొలిది మార్పులతో ఆమోదించిందని వచ్చిన వార్తలపై ఈ వివరణ వచ్చింది.

## కాకినాడ రేవు అభివృద్ధి కృషి

కాకినాడ, అక్టోబరు 24: మంత్రి శ్రీ తాళ్లూరి రాములు కాకినాడ రేవును సందర్శించారు. పోర్టు ఆఫీసరు శ్రీ సత్యనారాయణగారు స్టీమ్‌లాంచిలో హోవు బలెండువరకు కూడా వెళ్లి అక్కడ హార్బరు నిర్మాణానికనుగుణమవుతున్న పరిస్థితులను వివరించి చెప్పారు.

కాకినాడలో దుక్కి ఇసుము ఫ్యాక్టరీ నిర్మాణానికి భారత ప్రభుత్వ సలహాదార్లయిన దస్తూరు అండు కంపెనీ యింజనీర్లు సిఫారసు చేసినట్లు మంత్రిగారు వెల్లడి చేశారు. కాకినాడ మేజరు పోర్టుగా అభివృద్ధి చేయుటకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు కూడా చెప్పారు. ఈ సందర్భంగా ఢిల్లీ వెళ్లి నప్పుడు పంటలు జరుపుటకు నిశ్చయించినట్లు మంత్రి పత్రికావిలేఖరులతో చెప్పారు.

(స్వ. వి.)

## రక్షణ నిధికి తెనాలి పండ్ల వర్తకుల విరాళం

తెనాలి, అక్టోబరు 24: తెనాలిలోని అబ్దుల్ మజీద్ జానీసాహెబు, శ్రీ భారత్ ఫ్రూట్స్‌ట్రేడింగు కంపెనీ, శ్రీ సాంబశివ ఫ్రూట్స్‌కంపెనీ, యితర పండ్ల కమీషన్ వ్యాపారులు, చిల్లర పండ్ల వ్యాపారులు కలసి వసూలు చేసి దేశ రక్షణ నిధికి గాను రు. 400 లు బ్యాంకుడ్రాఫ్టు ద్వారా మన ముఖ్యమంత్రి శ్రీకాసుబ్రహ్మానందరెడ్డిగారికి పంపారు.

(స్వ. వి.)

## కర్నూలులో జాతీయ సమైక్యతా దినోత్సవం

కర్నూలు, అక్టోబరు 24: కర్నూలుజిల్లా అంతటా జాతీయ సమైక్యతా దినోత్సవం ఒరుపబడింది. స్థానిక జిల్లా పరిషత్ సభా హాలులో జిల్లా కలెక్టర్ శ్రీ జి. ఆర్. నాయర్ అధ్యక్షతన బహిరంగసభజరుపబడింది. దేశ రక్షణకు కృషి చేస్తామన్న శపథాన్ని కలెక్టర్ చదివారు. ప్రజలు బలపర్చారు.

## గుడివాడ మహిళామండలిలో సారస్వత సమితి

గుడివాడ, అక్టోబర్ 24 : పట్టణ మహిళా మండలిలో సారస్వత సమితికి కృష్ణాజిల్లాలో లోకల్ లైబ్రరీ అథారిటీ చైర్మన్ శ్రీ కలపాల సూర్యప్రకాశరావు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

సభకు శ్రీ నిడమర్తి సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. స్త్రీ అభ్యుదయ సాధనకు ఇటువంటి సారస్వత సమితులు, వైజ్ఞానిక సమావేశములు చాలా అవసరమని శ్రీ ప్రకాశరావు అన్నారు. డా. వేంకటేశ్వరరావు ఉపన్యసిస్తూ, సాహిత్యం భావి విప్లవపూరితమైన మార్గంలో ఉండాలన్నారు. తరువాత శ్రీమతి మద్దిరంగనాయకమ్మ, శ్రీయుతులు శ్రీ అయ్యంకి రమణయ్య, వి. సి. రామస్వామి మాట్లాడారు. శ్రీమతి పి. లక్ష్మీబాయి వందన సమర్పణతో సభ ముగిసింది. సభానంతరం "స్వరాజ్యం వచ్చింది కాని మరాజ్యం వచ్చిందా" అను నాటికను ప్రదర్శించారు.

(స్వ. వి)

## ముదినేపల్లిలో ఆర్.టి.సి.బుకింగ్ ఆఫీసు

గుడివాడ,అక్టోబర్ 24 : ప్రతిరోజు వివిధ మార్గములు నుంచి కనీసం 80 బస్సులు వచ్చే ముదినేపల్లిలో కొత్తగా ఏర్పాటు చేసిన ఆర్. టి. సి. బుక్కింగు ఆఫీసులకు గుడివాడ పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ ఎర్నేని వెంకటేశ్వరరావు, ముదినేపల్లి పంచాయితీ అధ్యక్షులు శ్రీ కోడూరి వెంకటేశ్వరరావు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. గుడివాడ డిపో యస్. ఐ. టి. శ్రీ యస్. పూర్ణచంద్రరావు తమ విధినిర్వహణలో ప్రజా సహకారమును కోరారు. శ్రీ కె. వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

(స్వ. వి)

## కృష్ణాజిల్లా ప్రభుత్వ డ్రయివర్ల సంఘ ఎన్నికలు

విజయవాడ, అక్టోబరు 24: కృష్ణాజిల్లా గవర్నమెంటు డ్రయివర్ల సంఘానికి 1965—66 సంవత్సరానికి శ్రీయుతులు ఎస్. ఇబ్రహీం (అధ్యక్షులు), షేక్ అమ్మద్దీన్ (ఉపాధ్యక్షులు), పి.ఆదినారాయణ(కార్యదర్శి) పి. హెచ్. నాగరాజు (సహాయ కార్యదర్శి) ఎన్నికైనారు. శ్రీయుతులు ఎస్.గోపాలం. టి. సరసయ్య, పి. గోవిందనాయకులు, కె. వెంకటేశ్వరరావు, శ్రీ రాజ కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నికైనారు. దేశరక్షణ నిధికి ఒక రోజు జీతం యివ్వటానికి నిశ్చయించారు.

ఎస్. ఐ. టి. యు. లీడర్ శ్రీ ఇబ్రహీం అధ్యక్షతన సమావేశమై ఎన్నికలు జరుపుమన్నారు.

## ఎరువుల పంపకంపై ఫిర్యాదుల విచారణ

### గుంటూరు జిల్లా పరిషత్తు అధ్యక్షుని వివరణ

రేపల్లె, అక్టోబర్ 24 : ఆంధ్ర స్టేటు సహకార యూనియన్ అధ్యర్యాన రేపల్లె పంచాయితీ సమితి వారు నిర్వహించిన సహకార విద్యా ప్రణాళిక మహాసభ అర్బన్ బ్యాంకు హాలులో జరిగినది.

సహకార ఉద్యమ పతాకము శ్రీ కొత్తపల్లి ఉమామహేశ్వరరావు ఆవిష్కరణచేశారు. శ్రీ యస్. వి. కె. శాస్త్రి వందేమాతరం ప్రార్థనతో సభ ప్రారంభమైనది.

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు శ్రీ కన్నెగంటి రెడ్డప్పమ్మ అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ మేడూరు నాగేశ్వరరావు సభను ప్రారంభించారు. సహకార సంఘాలకు ఇస్తుంధు అన్ని విధములైన అప్పులు ప్రభుత్వం ఇస్తున్నదని, అందులో ముఖ్యంగా రైతులకు ప్రధానమైన ఎరువుల పంపకం వగైరా చిందని, ఈ సందర్భంలో పరిశీలనకు ఏర్పడిన సంఘం విచారణ జరుపుతున్నదని చెప్పారు.

సంఘాలలో గల అధ్యక్షులను దేముడు కూడా కదిలించలేని స్థితి ఉన్నదని, ఇది సరికాదని, శ్రీ రెడ్డమ్మ సహకార ఉద్యమం ఇప్పటికి చాలా వృద్ధి గాంచినదని, సెంట్రల్ బ్యాంకు 16 సంవత్సరములు క్రితం 60 లక్షల వ్యాపారం చేసేదని, నేడు 2 కోట్లు చేస్తోందని చెప్పారు. ఇంకా సహకార సంఘాలలో అవినీతి చాలా తక్కువేనని, ఇప్పుడు ఎరువులు, పంచదార సహకార సంఘాలకు వప్పగించడం వల్ల కొంత చికాకు కలుగుతున్నదని తెల్పారు.

శ్రీయుతులు ఉన్నవ చినవయ్య, కాందూరి సీతారామయ్య, మున్సిపల్ చైర్మన్ నేతి వెంకటరమణ, బిడివో అబ్దుల్ వాహిద్ ప్రసంగించారు.

## శ్రీ టి. జయశంకర్ మృతి

### ఒంగోలు న్యాయవాదుల సంఘం సంతాపం

ఒంగోలు, అక్టోబర్ 24: స్థానిక అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ టి. జయశంకర్ స్వల్ప అస్వస్థతతో ఈ నెల 13 వ తేదీరాత్రి పరమపదించారు. శ్రీ జయశంకర్ వయస్సు 42 సంవత్సరాలు.

ప్రిన్సిపల్ సబ్‌జడ్జి కోర్టులో న్యాయవాది శ్రీ ఎం. జానకిరామయ్య శ్రీ జయశంకర్ మృతిపట్ల, విచారం వ్యక్తపరిచారు. ప్రిన్సిపల్ సబ్‌జడ్జి శ్రీ బి. వెంకటరమణ, అడిషనల్ సబ్‌జడ్జి శ్రీ ఎం. ఎ. హాకీంగారలు శ్రీ జయశంకర్ మృతిపిసంతాపం వ్యక్తపరిచారు.

జ్యుడిషియల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేటు కోర్టులో మేజిస్ట్రేటు శ్రీ ఎం. వీరయ్య చౌదరి శ్రీ జయశంకర్ మృతిగురించి ప్రస్తావించారు. శ్రీ ఆర్. ధనంజయరావు, శ్రీ జి. సత్యనారాయణగారలు ప్రసంగించారు.

శ్రీ జయశంకర్ మృతికి సంతాపం వ్యక్తపరుస్తూ,స్థానికన్యాయవాదులసంఘం ప్రత్యేక సమావేశంలో ఒక తీర్మానం చేశారు.

(స్వ. వి.)

## గుంటూరుజిల్లా గ్రంథాలయ సంఘం

### శ్రీ కె. ఉమామహేశ్వరరావు తిరిగి అధ్యక్షుడుగా ఎన్నిక

తెనాలి, అక్టోబరు 24: పెదరాయుడు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కొత్తపల్లి ఉమామహేశ్వరరావు మూడవ సారిగా తిరిగి గుంటూరు జిల్లాలోకల్ లైబ్రరీ అథారిటీ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. గుంటూరులో ఎల్. ఎల్. ఎ. భవనం ఆవరణలో జిల్లా విద్యాశాఖాధికారిణి శ్రీమతి కె. సుగుణ అధ్యక్షతన ఈ ఎన్నిక జరిగింది. శ్రీ ఉమామహేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సర్వశ్రీ కె. రెడ్డెమ్మచౌదరి (జిల్లాకేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు) ప్రుతుంబాక శ్రీరాములు, అడుసుమల్లి శ్రీనివాసరావు, కె. వెంగళరావుగారలు శ్రీ ఉమామహేశ్వరరావును అభినందిస్తూ ప్రసంగించారు. శ్రీ ఉమామహేశ్వరరావు ఉచితరీతిని కృతజ్ఞత తెలిపారు

(స్వ. వి.)

## గుడివాడ సబ్‌డిస్ట్రిక్టు దస్తావేజు లేఖరుల కార్యవర్గం

గుడివాడ, అక్టోబర్ 24 : గుడివాడ సబ్ డిస్ట్రిక్టు దస్తావేజు లేఖరులు ఈ దిగువ నూతన కార్యవర్గమును ఎన్నుకున్నారు. శ్రీయుతులు పరిపల్లి వెంకట సుబ్బారెడ్డి, (అధ్యక్షుడు), అదూరి మరి భార్గవరావు, (కార్యదర్శి) విన్నకోట వెంకట సుబ్బారావు (ప్రధాన కార్యదర్శి) యం. యస్. నరసింహారావు, బి. వి. పి. కుటుంబరావు, వి. సాంబశివరావు, బి. కృష్ణమూర్తి బి. వి. కామేశ్వరరావు (సభ్యులు)

## రక్షణనిధికి గుడివాడలో వసూళ్లు

గుడివాడ, అక్టోబర్ 24 : స్థానిక మునిసిపల్ హైస్కూల్ ఆఫీసరు డా. పి. గోపాలరాజు తమ సిబ్బంది తరపున రు.501 రక్షణ నిధికి విరాళం ఇచ్చారు. ఇది వారి ఒకరోజు జీతం.

(స్వ. వి)

## రిజర్వు పంపకంలో ఆలస్యం తగదు

### కోనసీమ చేనేత సహకార సంఘాల విజ్ఞప్తి

అంబాజీపేట, అక్టోబర్ 24 : చేనేత సహకార సంఘాలకు రిజర్వేట్ పంపకంలో విపరీతమైన ఆలస్యం జరుగుతోందనీ, అలా కాకుండా మూడు నూపాల వ్యవధిలో రిజర్వేట్ పంచాలనీ ఇటీవల బండార్లంక గ్రామంలో జరిగిన కోనసీమ చేనేత సహకార సంఘాల ప్రతినిధుల సమావేశం విజ్ఞప్తి చేసింది.

సమావేశానికి రాజోలు, కొత్తపేట, అమలాపురం తాలూకాల నుంచి సుమారు 30 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

తూర్పు గోదావరి చేనేత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాశిన వెంకటరత్నం గారి భవనంలో ఈ సమావేశం జరిగింది. కోనసీమ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టరు శ్రీ జాన నాగమల్లయ్య అధ్యక్షత వహించారు.

చేనేత సహకార సంఘాల సాధక బాధకాలను వివరిస్తూ సర్వశ్రీ కాశిన శంకరయ్య, బళ్ళ సుబ్రహ్మణ్యం, దోడ్డిపట్ల భద్రయ్య ప్రసంగించారు.

మూడు తాలూకాలలోను గల చేనేత సహకార సంఘాల మధ్య ఐక్యత సాధించడానికి మిత్రం "ది కోనసీమ హ్యాండ్‌లూమ్‌కో-ఆపరేటివ్ సొసైటీస్ యూనియన్" అను పేరుతో ఒక సంఘాన్ని స్థాపించుకున్నారు. ఈ యూనియన్ కార్యవర్గానికి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు

అధ్యక్షులు : శ్రీ జాన నాగ మల్లయ్య, ఉపాధ్యక్షుడు : శ్రీ కాశిన వెంకటరత్నం, సహాయ కార్యదర్శి: శ్రీ కాశిన శంకరయ్య, కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు బళ్ళ సుబ్రహ్మణ్యం, కాశిన గారీపతి, దోడ్డిపట్లభద్రయ్య, చల్లా సూరన్న.

డిప్యూటీ రిజిస్ట్రారు సంతకం లేదనే కారణాన్ని, సొసైటీ యొక్క మొత్తం, అమ్మకాల తాలూకు 75 శాతం లోపం తమవద్ద నిల్వ ఉంచడం లేదన్న కారణాన్ని చూపుతూ, కోనసీమ బ్యాంక్ వారు సొసైటీల పంపే చెక్కులు నిరాకరించడం భ్యాంకాదనీ, సొసైటీ అధ్యక్షుని సంతకంతో గల చెక్కులను ఆ సొసైటీకి గల నిల్వలను అనుసరించి బ్యాంక్ వారు సొమ్మును ఇవ్వాలనీ సమావేశం కోరింది.

ప్రాథమిక సొసైటీలకు రంగులు, రసాయనిక పదార్థాలు పరిగా పంపకం జరగాలి. ప్రభుత్వం నిర్ణయించిన మూలధరలు స్థానిక మార్కెట్ ధరలకన్నా చాలా హెచ్చుగాను, వాణ్యతలో కూడా వాసిగాను ఉన్నాయనీ, వాటి విషయంలో సత్వర చర్యలు తీసుకోవాలనీ కూడా కోరింది. శ్రీనాగమల్లయ్య వందన సమర్పణ చేశారు.

(స్వ. వి)

## చేనేత వస్త్రాలపై ముదరా రద్దు

### ప్రగడ కోటయ్య విజ్ఞప్తి

చీరాల, అక్టోబరు 24: ప్రాథమిక చేనేత సహకార సంఘాలు విక్రయించు బట్టలపై ప్రస్తుతం యిస్తున్న ముదరాను నవంబరు మొదటినుండి రద్దు చేయాలని ప్రభుత్వము చేస్తున్న ఆలోచనపై ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ ప్రగడకోటయ్య యిలా ప్రకటించారు :

"చేనేత బట్టల అమ్మకముపై రూపాయికి 5 పైసలు ముదరా యివ్వాలన్నది ఇండియా ప్రభుత్వము అమలు పరుస్తున్న పథకం. ఆ పథకం క్రింద ఆంధ్రప్రదేశ్‌లో వ్యయపరుస్తున్న ధనము సాలుకు రు 35 లక్షలవరకు ఉంటుంది. కాని ముదరాక్రింద వ్యయపరుస్తున్న 35 లక్షల రూపాయలనుకాక యేదో ఒక లక్ష రెండులక్షల రూపాయవ్యయముతో మాత్రమే మరొక ప్రణాళికను అమలు పరచాలని మన రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది! అందుకు చేనేత పారిశ్రామికులు అంగీకరించజాలరు. ముదరా క్రింద వ్యయపరుస్తున్న మొత్తం ధనాన్ని చేనేత పారిశ్రామికులకు సరాసరి ప్రయోజనం కలిగించగల పథకాల కొరకు వినియోగించాలి. ఈ సందర్భములో ముందుగా కేంద్ర చేనేత సహకార సంఘాలను, చేనేత ప్రతినిధులను సంప్రదించడం వాంఛనీయమని మన రాష్ట్ర ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేస్తున్నాను.

## తుంగభద్ర నీరు: మైసూరు దోరణి

### శాసనసభ్యుడు శ్రీ శర్మ విమర్శ

కర్నూలు, అక్టోబర్,24 ఆంధ్రప్రదేశ్‌కు తుంగభద్ర నీటి పరభర నిలిపివేయబడుతుందని, మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప చేసిన ప్రకటన ఎంతో కుటిలంగానూ దురదృష్టకరంగానూ ఉన్నదని స్వతంత్ర (ఇండిపెండెంటు) శాసన సభ్యులు శ్రీ టి. కే. ఆర్. శర్మ, పత్రికలవారితో అన్నారు.

తుంగభద్ర దిగువకాలువకింద పరిస్థితి సక్రమ పద్ధతిలోగాని పరివడేట్లుగాగాని లేని నీటి సప్లై కారణంగా ఎంతో దారుణంగా ఉందని శ్రీ శర్మ వికదీకరించారు.

మైసూర్ ప్రాంతంలో కాలువలు గండ్ల మూలంగా, ఆంధ్రలో యీ ఏడు పంటలు దెబ్బతిన్నవని కూడ, శ్రీ శర్మ అన్నారు. కేంద్ర ప్రభుత్వం కల్పించుకొని న్యాయం చేకూరుస్తుందని ఆశిస్తున్నామని అన్నారు.

## రక్షణ నిధికి తెనాలి తాపీపనివారి విరాళం

తెనాలి, అక్టోబర్ 24 : తెనాలి తాపీ పనివారల యూనియన్ కార్యవర్గం రక్షణనిధికి రు. 200 — విరాళం ఇచ్చింది.

బర్మా, కెనడా, ఫ్రాన్స్, ఇటలీ, అమెరికా దేవుత్య కార్యాలయాల సైనిక సలహాదారులు గడచినవారం సియాల్‌కోట్ రంగంలో అగ్రస్థావరాలను చూచినప్పుడు, పాడుచేయబడిన ఒక పాకిస్తానీ పాటన్ టాంకును పరిశీలించారు.

## రాష్ట్రంలో ఖాదీ పరిశ్రమ దుస్థితి

### —బోర్డు అధ్యక్షుని వివరణ

విజయవాడ, అక్టోబర్ 24 : "కేంద్ర ప్రభుత్వం ఖాదీని ఒక పరిశ్రమగా భావించటమేలేదు. ఒక సాంఘిక సంక్షేమ కార్యక్రమంగా మాత్రమే భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వపరంగా ఈ పరిశ్రమ నిర్వహింపబడటంలేదు. ఈ శాఖ ఏ మంత్రి కిందలేదు. దీనికిగాను రాష్ట్ర ప్రభుత్వం ఏమి ఖర్చుపెట్టడంలేదు. అందువల్ల ఖాదీకి ప్రభుత్వపరంగా తగిన అభిమానము, ఆదరము పోషణ లభించటంలేదు" అని విన్న సాయంకాలం ఇక్కడ ఆంధ్ర ఖాదీబోర్డు చైర్మన్ శ్రీ అనగాని భగవంతరావు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో వెల్లడిచేశారు.

ఈ పరిశ్రమ అభివృద్ధికిగల అవకాశాలను వివరిస్తూ ఖాదీ, గ్రామీణ పరిశ్రమలు కలిసి ఒక బోర్డు ఆధ్వర్యంలో ప్రస్తుతం నిర్వహింపబడుతున్నాయని, దీనిని పరిశ్రమ శాఖలో కలిపేసి, పెద్ద పరిశ్రమలు, లఘు పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు; అనే అంతస్తు భేదాలతో ఒక సమన్వయ ప్రణాళిక రూపొందితే బాగుంటుందని సూచించారు. లేకపోతే ఖాదీని, గ్రామీణ పరిశ్రమలను వేరు చేసి, నిర్వహించటం సమంజసంగా ఉంటుందన్నారు. తెలంగాణా ప్రాంతం అంతా వేరే ఖాదీ సమితి అదీనంలో ఉందని అందువల్ల అది ఖాదీబోర్డుకు సంబంధం లేదన్నారు. మరో విచిత్రమైన విషయం ఏమిటంటే బాగా అమ్మకాలు ఉండే కొన్ని ప్రాంతాలు ఖాదీబోర్డుకింద్ర లేవు అన్నారు. శ్రీకాకుళంజిల్లాలో సన్ననిగుడ్డ, ప్రఖ్యాతమైన పాండూరుగుడ్డ ఉత్పత్తి అవుతుంది. అది ఖాదీబోర్డు అదీనంలో లేదు. తునిలో పంచి తువ్వాళ్లు, కంబళ్లు తయారవుతాయి. అవి ఖాదీబోర్డుకింద లేవు. నెల్లూరు జిల్లాలోని కందుకూరు, గుంటూరుజిల్లాలోని ఒంగోలు, కర్నూలుజిల్లాలోని కోయిల్‌కుంట్ల, అనంతపురంజిల్లాలోని బనగానపల్లి ప్రాంతాలు కూడ ఖాదీబోర్డు అదీనంలో లేవన్నారు. ఇవన్నీకూడ ఖాదీబోర్డు అదీనంలోకి వస్తే తప్ప రాష్ట్రానికంత ఒక సమగ్ర ప్రణాళిక రూపొందించటానికి అవకాశం కలగటం లేదు అన్నారు.

ఇకపోతే, ఉత్పత్తికి, అమ్మకాలకు ఉన్న తేడాలోనే ఈ బోర్డు పాలనా యంత్రాంగ ఖర్చు ఇముడ్చుకోవాలన్నారు. అది సరిపోవటంవల్ల ప్రతి సంవత్సరం బోర్డుకు నష్టం వస్తున్నదన్నారు. మూడు సంవత్సరాలక్రింద ఈ కార్యక్రమమంతా ఖాదీ కమీషన్ ప్రభుత్వం నిర్మాణం చేసిన ఖాదీ బోర్డుకుబదిలీచేయబడినాకొన్నికొన్నిముఖ్యమైన అంశాలు ఇంకాలస్పష్టంగానే ఉన్నాయన్నారు. ప్రభుత్వశాఖలకుకావలసినవన్ని దృష్టిలోపెట్టుకుని చిత్తశుద్ధితో ఖాదీఅంతా బోర్డుద్వారానే జరిగేటు చేయాలన్నారు. ఖాదీఅభివృద్ధికి పూనుకోవాలంటే ప్రతిఏటా రాష్ట్ర ప్రభుత్వం 7 లక్షలరూపాయల గ్రాంటు మంజూరు చేయాల్సిఉంటుందని, స్పష్టంచేశారు. ఇతర ఖర్చులకు ఈ సంవత్సరం వడ్డీలేకుండా 5 లక్షల రూపాయలు అప్పుగా మంజూరుచేస్తే సంవత్సరానికి తీర్చి వేయగలం అని స్పష్టం చేశారు.

ఖాదీ కార్యకర్తలలో ఉత్సహం బాగానే ఉన్నదని, పరిశ్రమ అభివృద్ధికి ముడిపదార్థాలు విరివిగానే లభిస్తాయని, ఉత్పత్తిని పెంచి పరిశ్రమ అభివృద్ధికి ఎన్నైనా అవకాశాలు ఉన్నాయని శ్రీ భగవంతరావు తమ అభిప్రాయాన్ని ప్రకటించారు.

---

హైదరాబాద్, అక్టోబరు 24 : శాసన సభ వ్యాసుచేసినఆంధ్రప్రదేశ్(ఆంధ్రప్రాంతం) కౌలుదార్లు రైతుల రక్షణ సవరణ బిల్లుకు రాష్ట్రపతి అమోదం తెలిపారు. ఈ బిల్లు ద్వారా పై తెలిపిన చట్టం 1965 అక్టోబరు 7 తరువాత మరో సంవత్సరంపాటు అమల్లో ఉంటుంది.

## మౌంట్‌బాటెన్ జీవిత కథతో టెలివిజన్ చిత్రం

న్యూఢిల్లీ, అక్టోబరు 25 : తన జీవితానుభవాల ఆధారంగా టెలివిజన్ చిత్ర నిర్మాణం సందర్భంగా ప్రపంచ పర్యటన జరుపుతున్న ఎర్ల్ మవుంట్ బాటెన్ త్వరలో భారత్‌ను సందర్శించనున్నారు.

చారిత్రక ప్రాధాన్యంకల ప్రదేశాలను ఆయన సందర్శిస్తారు.

ఇంతవరకు ఎక్కడా ప్రదర్శించని పెక్కు డాక్యుమెంటరీ ఫిల్మ్‌లను కూడా ఆ చిత్రంలో ఉపయోగిస్తారు.

## నెల్లూరు జిల్లాలో పరిశ్రమల వృద్ధి 4 వ ప్రణాళికలో సాధ్యం

### గవర్నరు విశ్వాసం : పరిషత్తు స్వాగతం:12 వేలు సమర్పణ : సోమశిల నిర్మాణానికై హామీ

నెల్లూరు, అక్టోబరు 24 : జిల్లా పారిశ్రామికంగా వెనుకబడి ఉన్నప్పటికీ నాలుగవ ప్రణాళికలో ఈ పరిస్థితి మారిపోయి పరిశ్రమలు ఇతర ప్రాంతాలతోపాటే అభివృద్ధి చెందగలవని తాము ఆశిస్తున్నట్లు గవర్నరు శ్రీ పట్టం తానుపిళ్లె నిన్న సాయంత్రం చెప్పారు.

గవర్నరుకు నేటి ఉదయం అధికార, అనధికార ప్రముఖులు పరిచయం చేయబడ్డారు. జిల్లాపరిషత్తు కార్యాలయంవద్ద గవర్నరుకు అధ్యక్షులు శ్రీ చంద్రశేఖరరెడ్డి స్వాగతపత్రం సమర్పించారు. పరిషత్తు ఇతర సమితుల సిబ్బంది ఒకరోజు జీతంక్రింద రు. 12,500 రక్షణ నిధికిగాను అందజేయబడింది.

గవర్నరు సమాధానమిస్తూ, రాష్ట్రంలో కల్లా ఈ ఒక్కజిల్లాపరిషత్తు తీర్మానాలే ఏకగ్రీవంగా చేయబడుతున్నవని ప్రశంసించారు. అనేక సమితుల అధ్యక్షులు కూడా అలాగే ఎన్నికయ్యారని అభినందించారు. సోమశిల ప్రాజెక్టును నిర్మించవలసిందిగా తాము ప్రభుత్వాన్ని గట్టిగా కోరగలమన్నారు. విద్యావ్యాప్తి ప్రస్తావిస్తూ, బాలబాలికలందరికీ విధిగా విద్య బోధించాలని, కేవలం రిజిస్టరులో పేర్లు చేర్చడంగాక వారంతా క్రమంతప్పక బడికి హాజరయేట్టు చూడాలని కోరారు. కలవారు, పేదలు విద్యావంతులయ్యేట్లు చూడాలన్నారు. సమాజంలో కొన్ని వర్గాలు వెనుకబడి ఉండడానికి ఎవరు కారణమయినా ఇకముందు ఆ పరిస్థితి కొనసాగరాదని సూచించారు. రాష్ట్రంలో తిండికి కొదువలేదని, అయితే ఇతర ప్రాంతాలవారికి కూడా భోజనం లభించేట్లుగా ఉత్పత్తి పెంచాలని కోరారు.

జిల్లాకలెక్టరు శ్రీ శ్రవణకుమార్ సుమారు 80 మంది అధికార అనధికారులను గవర్నరుకు పరిచయం చేశారు.

అనధికారులలో శ్రీయుతులు ఆనెం సంజీవరెడ్డి, జి. సి. కొండయ్య, ఎస్. చంద్రశేఖరరెడ్డి, పి. సి ర్ధ్ యు నా యు డు, అల్లం కృష్ణయ్య, వేమారెడ్డి వెంకురెడ్డి, తదితర ప్రముఖులు.

జిల్లాకలెక్టరు శ్రీ శ్రవణకుమార్, పోలీసు సూపరింటెండెంటు కె. శరణ్యల్, జిల్లాజడ్జి శ్రీ రామచంద్రరాజు గవర్నరుసమక్షం ఉదయం కలుసుకున్నారు. పోలీసు బందోబస్తు బాగా జరిగింది.

(స్వ. వి.)

## భారత్‌లో ఆహార మండలాల పద్ధతి

### సమితి సమీక్షలో విమర్శ

కలకత్తా, అక్టోబర్ 24 : ఆహారధాన్యాల రవాణాకు సంబంధించి భారతదేశంలో ఏర్పాటై ఉన్న మండలాలపద్ధతి సమితి ఆర్థిక సమీక్షలో విమర్శకు గురిచేయబడింది.

ఇటువంటి 'మండలాల' పద్ధతివల్ల ప్రాంతీయ అభిమానాలు, రాష్ట్ర అభిమానాలు అధికం అవుతాయని, జాతీయ యోగక్షేమాలను పట్టించుకునే పద్ధతి దెబ్బతింటుందని సమితిలో ఆర్థిక సమీక్షలో పేర్కొనబడింది.

అంతేగాక ఆహారధాన్యాల రవాణాపై ఇటువంటి నిర్బంధాలు విధింపడంవల్ల మిగులు, తరుగు రాష్ట్రాల మధ్య ధరలు సమస్థితికి రావడం అనే ప్రక్రియకు కూడా ప్రతిబంధకం ఏర్పడుతున్నట్లు కూడా ఇందులో విశదం చేయబడింది.

ఈ మండలాల దొంగనిల్వలను ప్రోత్సహిస్తుందని, స్పెక్యులేషన్‌ను బలపరుస్తోందని, ఆవిధంగా మిగులు రాష్ట్రాలలో కృత్రిమమైన కరువు పరిస్థితిని సృష్టిస్తుందని కూడా ఈ సమీక్షలో పేర్కొనడం జరిగింది.

భారతదేశంలో అనుసరింపబడుతున్న ఆహార విధానంలో ప్రధానమైన లోపాన్ని యీ సమీక్షలో యీవిధంగా వివరించింది : "భారతదేశంలో ఆహారధాన్యాల ధరలమీదను, రవాణా మీదను అధికంగా ఆధారపడటం జరుగుతున్నది. ఇందుకోసం ఆహారమండలాలు ఏర్పాటుచేయడం, వ్యాపారులకు లైసెన్సులు యివ్వడం మొదలైన పద్ధతులు అనుసరించబడుతున్నవి. అధికోత్పత్తి విషయంలో, వంటలు దెబ్బతినకుండా తగు మార్గాలను అనుసరించడం విషయంలో, 'బఫర్' నిల్వలను కట్టుకొనడం విషయంలో భారతదేశం అశ్రద్ధ చేస్తున్నది. అయితే ఒక్క బఫర్ నిల్వలకు పోసుకొనడం మాత్రంతో యీ సమస్య పరిష్కారంకాదు."

—:o:—

## శ్రీ పి సుందరయ్య ఆరోగ్య పరిస్థితి

విజయవాడ, అక్టోబర్ 24—అక్టోబర్ 12 వ తేదీన మాస్కోలో శస్త్ర చికిత్స పొందిన భారతకమ్యూనిస్టు(మార్క్సిస్ట్)పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యకు ఇప్పుడు ప్రమాద స్థితి తొలగిపోయిందని, ఆయన బాగా కోలుకొంటున్నారని మాస్కోనుంచి ఇక్కడ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీకి అందిన వర్తమానంవల్ల తెలుస్తున్నది.

## ఉపాధ్యాయుల ఇబ్బందుల పరిశీలన

### విద్యాశాఖ డైరెక్టర్ హామీ

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 24: ఉపాధ్యాయుల ఇబ్బందులను, విద్యాసమస్యలను అధ్యాపకుల ప్రతినిధులతో తాము చర్చించి, వాటిని పరిష్కరించడానికి కృషి చేయగలనని విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ రాష్ట్ర అధ్యాపక సంఘ ప్రతినిధులకు హామీ ఇచ్చారు.

ఉపాధ్యాయసంఘ అధ్యక్షుడు శ్రీ జి. ముత్తారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ కె. వి. కృష్ణారెడ్డి, కార్యదర్శి శ్రీ పి. ఆంజనేయులు మొన్న శ్రీ రాజగోపాల్‌ను కలిసికొన్నారు. శ్రీ రాజగోపాల్ యిటీవలనే సెకండరీ, ప్రాథమిక విద్యల విభాగపు డైరెక్టరుగా పదవీస్వీకారం చేశారు.

అధ్యాపక సంఘ కార్య కలాపాలపట్ల డైరెక్టర్ అత్యంత ఆసక్తిని చూపారు. తమ పర్యటన కార్యక్రమాలను రాష్ట్ర అధ్యాపక సంఘానికి, తాము వెళ్లే ప్రాంతంలోని ఈ సంఘ శాఖకు తెలియజేస్తామనీ, అందువల్ల అక్కడ అధ్యాపకుల ఇబ్బందులను గురించి విశ్వ సమస్యలను గురించి అధ్యాపక ప్రతినిధులతో చర్చించవచ్చునని శ్రీ రాజగోపాల్ తెలిపారు.

కేంద్ర విద్యా సంఘానికి తమ సంఘం తరపున ఇచ్చిన నివేదికపత్రాలను డైరెక్టరుకు అందజేశారు.

—:o:—

## నర్మదా ప్రాజెక్టు

అహ్మదాబాద్, అక్టోబర్ 24 : ఆహారం విషయంలో స్వయంసమృద్ధిని సాధించే దృష్ట్యా నర్మదా బహుళార్థ ప్రాజెక్టును అమలుచేయవలసి

## గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. కార్తిక శు॥ విదియ 1965 సం. అక్టోబరు 26 మంగళవారం
ఇంగ్లీ విదియ : రా. 6-06; విశాఖ: రా 6-34; వర్జ్యం: రా. 10-44 మొదల: 12—23 వరకు.

1965 సం. అక్టోబరు 27 బుధవారం
బ॥ ఛవితీయ: రా. 6—20; అనూరాధ: రా 7—26; వర్జ్యం: రా. 1—19 మొదలు 3—00 వరకు.

ఆంధ్రపత్రిక

(తిరుగేయ ) యొసరించిన
సరసర యత్రిపయము తన మనంబునకగు దా
నొరంబు నవి సేయుకుంకి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం. కార్తిక శు॥ విదియ
మంగళవారం

# ధాన్యం లెవీ

—o:o—

లెవీ పద్ధతిని ధాన్యసేకరణకు రాష్ట్రప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు రైతుల మన్నన పొంద గలదని డానికి సందేహం లేదు. రైతు పండించిన ధాన్యంలో, ఏవో కొన్ని మినహాయింపులు ఇచ్చి, మిగిలిన ధాన్యాన్నంతటిని, ప్రభుత్వానికి విధిగా స్వాధీనపరచాలని ఈ ఉత్తర్వు కోరడం లేదు. సాగువసరులను బట్టి ఎకరాలవారీగా కనీసపు రేట్లలో మాత్రమే ప్రభుత్వానికి ధాన్యాన్ని విక్రయించాలని ఈ ఉత్తర్వు ఆదేశిస్తున్నది. ప్రస్తుతం రాష్ట్రంలో ధాన్యంమార్కెట్ పరిస్థితి అస్తవ్యస్తంగా వున్నందున ఈ లెవీ ఉత్తరువుతో ఆ పరిస్థితి కొంత వరకు తొలిగిపోతున్నది. నిర్ణీతమైన ధరకు పండించుకున్న పంటలో కొంతభాగం కొనగలరనే గ్యారంటీ రైతుకు లభిస్తున్నది

అయితే రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ధాన్యం లెవీ ఉత్తర్వును లోతుగా పరిశీలించినప్పుడు, రైతులను మానసికంగా బాధపెట్టే అంశాలు కొన్నికానవస్తున్నవి. ఈ ఉత్తర్వు ప్రకారం (1) ప్రతి రైతుకు లెవీగా ఇవ్వవలసిన ధాన్యం వివరాలను రెవిన్యూ, సివిల్ సప్లయిల అధికారులు నోటీసు ద్వారా తెలియజేస్తారు. (2) నోటీసులో పేర్కొనబడిన లెవీ ధాన్యాన్ని నిర్ణీతమైన ఏజెంటుకు అప్పగించే వరకు, ఏరైతు ఆధాన్యాన్ని ఇతరత్రా విక్రయించకూడదు. అప్పులకింద, కౌలుకింద జమ కట్టకూడదు. (3) నోటీసులో పేర్కొనబడిన లెవీ ధాన్యాన్ని రైతులు అనుమానాలు. తెలివరి చేయాలి. (4) నోటీసు దాఖలా జాన్యాన్ని అప్పగించుకున్న ఏజెంటు, కంట్రోలుధర ప్రకారం [ధాన్యం రకాలనుబట్టి, నాణ్యానికి సంబంధించిన మినహాయింపులతో] సొమ్ము చెల్లిస్తాడు (5) ఏకి రాకుమూడు క్వింటాల్స్ కంటె లిక్కువపంట పండిన ప్రాంతాలకు ఈ లెవీ మినహాయింపు, అధికారం రెవెన్యూ అధికారులకు వుంది. కాలపరిస్థితులు అనుకూలంగా లేక, రైతుల అదుపులో లేని పరిస్థితులవల్ల పంటలు దెబ్బతిన్న సందర్భాలలో అర్జీలద్వారా లెవీ మినహాయింపును రైతులు కోరవచ్చు. లేదా జిల్లా అధికారులు ఇందుకు తగిన ఏర్పాట్లు చేయుచు: ఈ ఏర్పాట్లలో 'ప్రత్యేకతలు అన్నమాట చిక్కులకు దారితీస్తుంది రైతు సాగుచేసే భూమి పట్టాలవారీగా వుంటుంది అందులో జాయింటు పట్టాలుకూడా వుంటాయి. ఒక రైతు కుటుంబం సాగుచేసే మాగాణి, కుటుంబంలోని పెక్కు మంది పేరుమీద పట్టాలలో వుంటుంది. అలాంటి సందర్భాలలో ఆ కుటుంబ యజమానిని, సాగుచేసే మొత్తం మాగాణి మీద లెవీ ఇవ్వమంటే ఎలా ఇవ్వగలడు? మాగాణి ఏంటలో నుండు సాగు, పెనక సాగు వుంటుంది. అంతా ఒకే దఫా నూనూలు కాదు పంటలు ఒకే రకంగావుండదు. ఆ పరిస్థితిలో రివెన్యూ అధికారులు జారీచేసే ధాన్యం లెవీ నోటీసులు ఆలస్యమైనప్పుడు రైతు స్థితి ఏమిటి? నోటీసులో ఉదహరించినంత పంట చేతికి రానప్పుడు జరగవలసినది ఏమిటి? వ్యవసాయపు ఖర్చులకు పెట్టుబడి పెట్టిన షాహుకారు వత్తిడిని రైతు తట్టుకొనడం ఎలా? భూమి సేద్యానికి ఇచ్చిన భూఖామందుకు మూజువాణీగా ఇచ్చిన మాటను రైతు ఎలా నిలబెట్టుకొనగలడు? లెవీ ధాన్యాన్ని తెలివరి చేయవలసిన బాధ్యత రైతుమీద వున్నందున, ప్రభుత్వం ఏజెంట్లుగా వున్నవారు, పరిస్థితులనుబట్టి ధాన్యం అప్పగింతి పెట్టుకొనడంలో ఆలస్యంచేస్తే జరగవలసినది ఏమిటి? అప్పగింత పెట్టుకున్న ధాన్యానికి సొమ్ము చెల్లింపులో తాత్సారాలకు పరిష్కార మార్గం ఏమిటి? ఈ విషయాలన్నీ రైతుకు మానసికంగా బాధించగలవు కనక ధాన్యం లెవీ ఉత్తర్వులు అమలుజరపడంలో పరిపాలనా సంబంధమైన ఈ లోపాలను సరిదిద్దడానికి ప్రభుత్వం ప్రయత్నించడం చాలా అవసరం. అలాగే పంటలు సరిగా పండని ప్రాంతాల సంగతికూడా ప్రభుత్వమే ముందుగా పరిశీలింపజేసి, లెవీ పద్ధతి మినహాయింపు ఉత్తర్వులను జారీచేయించడం అవసరం. ఈ విషయమై ఆయా ప్రాంతాల రైతులు రివెన్యూ అధికారులచుట్టూ, తిరగవలసిన పరిస్థితులు కల్పించడం శ్రేయస్కరం కాదు.

మిగులు జిల్లాలుగా ప్రసిద్ధి పొందిన కృష్ణా ఉభయ గోదావరి జిల్లాలకు ఈ లెవీ ఉత్తర్వును మినహాయింపు చేయడం ఉత్తమంగా కన్పించడంలేదు "విధిగా" రైతుకంతధాన్యాన్ని అప్పగించాలని, మిల్లరు కొనాలనే పర్వాటు లేనందున ఈ జిల్లాల రైతులు, మిల్లర్లు కూడా ఇప్పటివరకు కష్టనష్టాలకు గురికావలసివచ్చింది ఇక ముందుకూడా ఈపరిస్థితులను ఈ జిల్లాలలో కొనసాగనివ్వడం మంచిదికాదు.

—:o:—

## ఫిజో నుంచి వారం రోజులలో లేఖ

### అస్సాం ముఖ్యమంత్రి ఆశాభావం

కలకత్తా, అక్టోబరు 25 : శాంతిసంఘం ప్రతిపాదనపై సంఘసభ్యులతో నాగ తిరుగుబాటు నాయకుడు శ్రీ ఫిజో చర్చించాలను కొంటున్నారనీ, ఆయననుంచి ఒక వారం రోజులలో తమకు లేఖ వస్తుందనే భావిస్తున్నామనీ అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చలిహో నిన్నరాత్రి ఇక్కడ ప్రెస్‌క్లబ్ సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. శ్రీ చాలిహో నాగభూమి శాంతిసంఘం సభ్యుడు కూడ.

దేశశ్రేయస్సుదృష్ట్యా యీ సమస్య సాధ్యమైనంత త్వరలో శాంతియుతంగా పరిష్కారం కావాలని ఆయన అన్నారు. పంచాయితీలద్వారానేగాని సాయుధపోరాటంవల్ల యీ సమస్య పరిష్కారం కాదని నాగులు గుర్తించారన్నారు.

కాబూల్ పరిసరాల పర్యటనలో ప్రజల స్వాగతాన్ని అందుకుంటున్న బాద్‌షాఖాన్

# కాబూల్‌లో సరిహద్దు గాంధి-2

సరిహద్దు గాంధీపై అఫ్ఘన్ ప్రజలకు, ప్రభుత్వానికి అపార గౌరవం పూర్వపు ఖలీఫాలు, ఏమిర్ అబూబాకర్‌ల లాగ నిరాడంబరంగా జీవించే బాద్‌షాఖాన్ పద్ధతంటే అక్కడి ప్రజలకు మరీ యిష్టం. ఆయన సలహాలకు, సంప్రతింపులకు వచ్చే రకరకాలవారితో ఆయన పరిసరాలు నవజీవనంతో నెల్లివిరిసి వుంటాయి.

ఆఫ్ఘన్ అధికారులు బాద్‌షాఖాన్‌కు సకల సౌకర్యాలు గల భవనాన్ని, ఇద్దరు అనుచరులను, డ్రైవరుతో సహా ఒక కారును అప్పగించారు. భవనానికి విద్యుత్తు సౌకర్యం వేన్నీళ్ల, చన్నీళ్ల షవర్బన్ను పరిశుభ్రమైన స్నానాగారాల సౌకర్యం ఉన్నాయి. ఆయన కోసం, ఆయన అతిథుల కోసం భవనంలో కిందను, మేడమీదను చాలా పడకగదులున్నాయి. బాద్‌షాఖాన్‌కు, ప్రభుత్వానికి మధ్య సంధానకర్తగా (లయజాన్‌గా) వ్యవహరించడం కోసం ఆఫ్ఘన్ ప్రధాని తన ఉపకార్యదర్శిని నియమించారు. ఈ సౌకర్యాలను, ఇంకా హెచ్చు సౌకర్యాలను బాద్‌షాఖాన్ లక్ష్యపెట్టడమే లేదు. ఎందుకంటే ఆయన నిష్ఠ. ఆయన తరచు వారి నిరాడంబర జీవితాన్ని ప్రస్తావిస్తూ ఉంటారు. ఆఫ్ఘన్ అతిథి సత్కారానికి అసుగుణమైన పుష్టాన్నాలు ప్రభుత్వం అతిథి భవనంవారు ఆయన కోసం ప్రతిదినం సిద్ధపరుస్తూ ఉంటారని కాని, ఆయన ప్రజల కోశాగారానికి భారంగా ఉండదలచనందున ఆ పుష్టాన్నాలు స్వీకరించడంలేదని నేను విన్నాను.

జెయిళ్లలో ఆయన ఎడల జరిగిన అఘటిత ప్రవర్తనవల్ల ఆయన శరీర ప్రకృతికి శాశ్వతంగా హాని కలిగింది. ఆయన గుండె దుర్బలంగా ఉంది. హృదయగతిని నల్లరక్తం తీసుకొని వెళ్లే సిరలు సక్రమంగా పనిచేయనందున—చేతులు, కాళ్లు వంటి లగ్గాంగాల నుంచి నల్ల రక్తం ప్రసరించడంలో అవరోధం ఏర్పడడము వలన ఆయన కాళ్లు తరచు తిమ్మిర్లెక్కుతున్నాయి, ఆకలి చాల మందగించింది. రాత్రిళ్లు నిద్ర రాక బాధపడుతుంటారు. ఆయనను సమర్థుడైన ఒక జెకోస్లోవాకియా డాక్టరు చూచుకొనేవారు.

అయితే ఆ డాక్టర్ సెలవుమీద స్వదేశానికి వెళ్లారు. సెల తర్వాత గాని తిరిగి రారు. నేను అక్కడ ఉన్నప్పుడు బాద్‌షాఖాన్ రెండుమార్లు పరీక్ష కోసం, చికిత్స కోసం ఆస్పత్రికి వెళ్లవలసి వచ్చింది. కాళ్లకు ఏవో బొషధ తైలాలు పర్దా చేయవలసిందిగా డాక్టర్లు నిర్ణయించారు. ఆయన అనుచరులలో ఒకరు అలాటి పర్దా చేస్తున్నారు—ఆ విషయంలో ఆయన ఎంత సమర్థుడో నాకు తెలియదు.

### తెల్లవారు జామునే లేచే అలవాటు

బాద్‌షాఖాన్ తెల్లవారుజామున 4—30కే, కొండల కొసలపై వెలుగురేకలు కనిపించగానే లేస్తారు. 6—0 గంటలకు పళ్ళకు డికాక్షన్‌లో తేనీరు ఒక కప్పు పుచ్చుకుంటారు. 7—30 కు అల్పాహారం—ఒక కప్పు తేనీరు, గుడ్డు, ఒకటి రెండు టోస్టు చేసిన బ్రెడ్ ముక్కలు. తర్వాత మధ్యాహ్నం భోజనం (లంచ్)—మసాలాగాని, తిరగమోతగాని లేని ఉడికించిన కూరగాయలు ఒక చిన్న పళ్లెం, నాన్‌రొట్టె, కొద్దిగా పెరుగు, కొద్దిగా పళ్లు. డిన్నర్ కూడా లంచ్‌కు ప్రతిరూపమే. రాత్రి పడుకొనేముందు. ఒక కప్పు పాలు పుచ్చుకుంటారు. ఉదయం, సాయంకాలం తప్పనిసరిగా కొంతదూరం వాహ్యాళి వెళ్లి వస్తారు. ఉదయం 9—0 నుంచి సాయంకాలం వరకు ఆయన తర్కనానికి వచ్చిన జనం మూగి ఉంటారు. అలాగే 3—30 నుంచి సాయంకాలం బాగా పొద్దు వాలేవరకు జనం మూగి ఉంటారు. ఈ ప్రేక్షకులలో ఆఫ్ఘన్ ప్రభుత్వ మంత్రులు, ఉపమంత్రులు, ప్రభుత్వోద్యోగులు, విశ్వవిద్యాలయ విద్యార్థులు, కొండజాతి నాయకులు, పత్రికాధిపతులు, విద్వాంసులు—మొదలయినవారు ఉంటారు.

ఆయన తరచు వెలువరించే ప్రకటనలు ఇంగ్లీషులో, లోటి భాషలోకి ఇంగ్లీషులోనో, స్థానిక ప్రముఖులతో భోజనం చేస్తారు. ఈ భోజన సమారోహాలలో డజనుకు లంకెంటె హైగాను అతిథులు, అతిథేయుని ఇంటివారు పాల్గొంటారు. మనలో బహిరంగ సభలు జరిగినట్టే పటాన్ సంఘంలో ఇలాటి భోజన సమారోహాలు జరుగుతాయి. ఈ భోజన సమారోహాలలో జంత్రవాద్యాలలోపాటు జాతీయ గీతాలు గానం చేస్తారు. రాజకీయాలు, కొండజాతి ప్రాంతాల వ్యవహారాలు, సంఘ సంస్కరణ, నూతనోద్యమ ప్రారంభం మొదలయినవి చర్చకు వస్తాయి. సమావేశం అఖరులో అతిథులందరూ వెళ్లిపోయాక ఘోషా స్త్రీలు బాద్‌షాఖాన్ బియారాలకు (దర్బునానికి) వస్తారు. ఒకసారి ఒక పెద్దమనిషి బాద్‌షాఖాన్‌కు ఆతిథ్య మిచ్చాడు. నేనూ వెంట వెళ్లాను. ఆయన ఒక అఫ్రీదీ తెగ నాయకుడు. ఆయనకు 26 వేల మంది సాయుధులైన అఫ్రీది తెగవారు అనుయాయులుగా ఉన్నారు.

దేశవిభజన గాథను—ముఖ్యంగా సరిహద్దు వాయవ్య రాష్ట్రానికి సంబంధించినది (నేను

## శ్రీ పారేలాల్

దీనిని నా "మహాత్మా గాంధి—ది లాస్ట్ ఫేజ్" అనే గ్రంథంలో పొందుపరచాను (దేశ విభజన తర్వాత ఆయనకు ఏం జరిగినది మొదలయిన విషయాలను బాద్‌షాఖాన్ నోటినుంచే వినాలని నా కెంతో కుతూహలంగా ఉంది. పరాలాసా అబ్దుల్‌కలాం ఆజాద్‌తన "ఇండియా విన్స్ ఫ్రీడం" అనే గ్రంథంలో చెప్పిన కొన్ని అంశాలను బాద్‌షాఖాన్ చెప్పే విషయాలతో తైపారు చేసుకొందామని కూడా నాకు తుతూహలంగా ఉంది.

### మతం వైరితలలు

బాద్‌షాఖాన్ గడచిన విషయాలను గురించి మాట్లాడడానికి ఎంత మాత్రమూ ఆసక్తి చూపలేదు. ఎంతో కష్టం మీద గాని, ఆయనను ఒప్పించలేక పోయాను. అయితే ధార్మిక విషయాలు చెబుతున్నప్పుడు ఆయన తన సహజ ధోరణిలోనే మాట్లాడుతూ పోయారు. ఆయనను ఎక్కువగా బాధించిం దేమిటంటే, ప్రజలు మతాన్ని ద్వేషం, సంఘర్షణ విస్తరింపజేయడానికి ఉపయోగించుకోవడం. మతం వైరితలలు వేయడమంటే ఇదేనని ఆయన అన్నారు. "అన్ని మతాల సారాంశం ఒక్కటే—మానవులందరినీ సోదరులుగా ప్రేమించడం, ప్రపంచంలో న్యాయంతోపాటు శాంతిని నెలకొల్పడమూను. అల్లా సేవ, అల్లా సృష్టించిన ప్రాణి సేవతోనే సాధ్యమని నేను నా వారికి చెబుతూ ఉంటాను. కనుక ఖుదాయీ ఖిద్మత్‌గార్ తన దోవ్నీ, మనస్సును, ఆత్మను మానవసేవకు అంకితం చేయాలి." అన్నారు బాద్‌షాఖాన్.

ఖాన్ సోదరులు ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్, అయన జ్యేష్ఠ సోదరుడు డాక్టర్ ఖాన్ సాహెబ్—కాంగ్రెస్ నిధులను ఖర్చుపెట్టక పిసినిగొట్టుతనంతో ప్రవర్తించడంవల్లను, అతిథి సత్కారం విషయంలో శ్రద్ధ చూపనందువల్లను వాయవ్య సరిహద్దు రాష్ట్రములో వలుకుబడి కోల్పోయారని ఏమైనా ఆజాద్ తన పుస్తకంలో చేసిన ఆక్షేపణను నేను బాద్‌షాఖాన్ దృష్టికి తెచ్చి, మరల ఆ పుస్తకంపై చర్చను ప్రవర్తింపచేసాను. ఉదాహరణకు పరాలాసా సాహెబ్ తన గ్రంథములో ఏమి వ్రాశారంటే, "కాంగ్రెసు పనులు నన్ను చూడడానికి కలకత్తాకు వచ్చినప్పుడు, నేను వారికి తేనీరు, బిస్కట్లు ఇవ్వడం చూచి వారు ఆశ్చర్యపడ్డారు. డాక్టర్ ఖాన్‌సాహెబ్ ఎప్పుడూ యిలా ఆతిథ్య మిచ్చలేదని వారన్నారు" అని.

బాద్‌షాఖాన్‌కు ఆగ్రహం వచ్చింది. "ఆ మాటలు పట్టి అబద్ధం. కేవలం అసంబద్ధం" అన్నారాయన. "పటాన్ తను అనుభవించిన్నది తన అతిథులకు పెట్టడానికి నిరాకరిస్తాడని అనడం పటాన్ జాతి స్వభావం పైనే నింద మోపడం" అన్నారు. తా మెంత పొదుపుగాను, నిరాడంబరంగాను ఉన్నారో, తమను చూడ వచ్చినఅతిథుల విషయంలోను వారుఅవిధంగానే ప్రవర్తించారు. తమ కార్యకర్తలను ప్రవర్తించుటకే, వారిని పెడదారి పట్టించడం వారి అభిమతం కాదు. "కాంగ్రెస్ డబ్బును పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారానికి వినియోగించే కాంగ్రెస్ విధానాన్ని నేను గాంధిజీలో పాటు ప్రతిఘటిస్తూనే వచ్చాను" అని ఆయన తెలిపారు.

ఒకవర్గంవారు, నిస్వార్థంతో తులతూగుతూ మరొకవైపు అత్యధిక సంఖ్యాకుల సుదూర భవిష్యత్తుతో అన్నీ సమృద్ధిగా లభించాలనే కేవల వాగ్దానాలతోనే గడుపుతూ ఉండే "సోషలిస్టిక్ పద్ధతి" సంధాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. చుక్కాని పట్టుకుని వ్యవహారాలు నడిపే నాది జీవితంలోనే "సోషలిజం" అన్నది ఈషణ్మాత్రముగా ఉన్నప్పుడు "సోషలిజం" అనే మాటకు అర్థమేలేదు—అని ఆయన అన్నారు. ఈ సందర్భంలో ఆయన వార్ధాలోని గాంధి సేవా సంఘం కార్యకర్తలు కొందరితో తనకు కలిగిన అనుభవాన్ని ఉదాహరించారు. అప్పుడు మాకు ఏడో, ఎనిమిదో రూపాయలు బత్తెం (అలవెన్సు) ఇచ్చేవారు. ఆహార ధాన్యాల ధరలు పెరిగినందుకు బత్తెం పదో, పన్నెండో చేయాలనే ప్రతిపాదన చేయడం జరిగింది. కాని, మేము బత్తెం పెంచడానికి నిరాకరించాము. అప్పుడు శ్రీ కృష్ణదాస్‌జాజూ అక్కడ ఉన్నారు. బత్తెం హెచ్చింపు ఒప్పుకోమని శ్రీ జాజూ సమ్మతిని నిర్బంధించారు. "మీదవారు బాధపడుతుండగా, మేము బత్తెం పెంచుకోడం న్యాయంకాదని మేము మరల గట్టిగా నిరాకరించాము" అని ఆయన వర్ణించారు. "అలాటివిగ భారతదేశం స్వారంత్ర్య సంపాదన విషయంలో ఋణపడి ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు. గాంధిజీ సూర్గంలో జీవిత పొందిన శ్రీ కె. జి. మశ్రూవాలా, శ్రీ కృష్ణదాస్‌జాజూ వంటి వారికి ప్రభుత్వ నిర్వహణను అప్పగించనందుకు ఆయన దేశాన్ని ఆయన నిరసించారు.

(సశేషం)

# హిందుస్థాన్ యంత్రసంస్థలో 2170 పరికరాల ఉత్పత్తి

### 10 శాతం డివిడెండు: దేశంలో అవసరాలు, తయారీల సమీక్ష

బెంగుళూరు, అక్టోబరు 24 : పరుగున అయిదవసారిగా యీయేడుకూడ హిందుస్థాన్ యంత్రపరికరాల కర్మాగారం 10 శాతం డివిడెండును ప్రకటించింది.

ఈ మొత్తం 80 లక్షల రూపాయలని యీ సంస్థ వార్షిక నివేదికలో పేర్కొన్నారు. లభించిన విస్తరణకు తాచే పెట్టుబడి పెట్టుకొనాలనే విధానంలో యంత్రపరకు 7.93 కోట్ల రూపాయలు పీరు పెట్టుబడి క్రింద వినియోగించారు.

ఈ సంవత్సరం హిందుస్థాన్ యంత్ర పరికరాలసంస్థ 2170 యంత్రాలను ఉత్పత్తి చేసింది. గతసంవత్సరం 1983 యంత్రాలను మాత్రమే ఉత్పత్తి చేశారు.

అప్పులపై వడ్డీలు, పన్నులు మొదలయిన ఖర్చులన్నీ తీసివేయగా యీ సంస్థకు యీయేడు 3.09 కోట్ల రూపాయల లాభం వచ్చింది. గతసంవత్సరం యీ లాభం 2.45 కోట్ల రూపాయలు మాత్రమే.

కలమస్సేరీలోని కర్మాగారంలో చాల వరకు అవసరమైన యంత్రాలు మొదలయినవి అమర్చడం పూర్తి అయినప్పటికీ యింకా కొన్ని అత్యవసరమైన యంత్రాలు స్విట్జర్‌లాండ్, అమెరికాలనుండి రావలసి వున్నది.

హైదరాబాద్‌లో నిర్మించబడుతున్న యీ కర్మాగారం అయిదవ విభాగపు భవననిర్మాణం యీ సంవత్సరాంతంలోగా పూర్తి అవుతుంది. ఈ డిసెంబరులో ప్రయోగాత్మకంగా ఉత్పత్తి యిక్కడ మొదలుపెడుతున్నారు. ఈ విభాగంలో కేవలం ప్రత్యేకంగా ఒకనానికి అవసరపడ్డయ్యే యంత్రాలు, ట్రాన్స్‌ఫార్మర్లున్ను గిరుర్‌కట్టింగ్ యంత్రాలు యిక్కడ తయారు చేస్తారు.

ఈ సంవత్సరం యీ సంస్థ మరో రెండు ఒప్పందాలు కుదుర్చుకొన్నది. వీనిలో ఒకటి సింగిల్ స్పిండిల్, ఆటోమేటిక్స్ తయారు చేయటానికి ఫ్రాన్స్‌లోని డిమెమిన్ డిఫాట్ తిన్‌సంస్థతోను, గియర్‌బాక్సర్స్ ఉత్పత్తికి జర్మన్‌సంస్థ, హోన్స్ లియెబ్రెల్‌తోను యీ ఒప్పందాలు కుదిరాయి.

నాల్గవ ప్రణాళికాంతానికి దేశంలో యంత్ర పరికరాలు ఉత్పత్తి చేస్తున్న ప్రభుత్వరంగంలోని సంస్థలు ప్రతిసంవత్సరం 9000 యంత్రపరికరాలు ఉత్పత్తి చేయగల్గితేలో పులకలవు.

ఏది విభాగాలు పుండగల హిందుస్థాన్ — యంత్రపరికరాలసంస్థ గ్రేడ్‌మెషీన్స్‌ఉత్పత్తిలో అన్నింటికంటే పెద్దది కాగలదు. ఈ సంస్థకు చెందిన 6 విభాగాలు 1970కి ముందుగానే పూర్తి కాగలవు. ఈ ఏది భాగాలు ఒక్కొక్కటి అయిదుకోట్ల రూపాయల విలువగల యంత్రాల ఉత్పత్తి కొనసాగించగలవు.

1970—71 లో బెంగుళూరులోని రెండు విభాగాలు 1800 యంత్రాలను ఉత్పత్తి చేస్తాయి. ఈ యంత్రాలు 11 కోట్ల రూపాయలు ఖరీదు పుంటాయి.

# దేశరక్షణ దృష్ట్యా ప్రణాళిక సవరణ

### అవసరాలు తగ్గించుకొనినప్పుడే పొదుపుతత్వం విధించాలని ఫగత్

న్యూఢిల్లీ, అక్టోబరు 24 : భారతదేశ భద్రతదృష్ట్యా ముప్పుగానే తీవ్రస్థితి వచ్చినట్టు కనిపిస్తుందనీ, ప్రణాళికల పొదుపు పద్ధతులు ప్రణాళికను సవరించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ అన్నారు.

"వ్యక్తిపై ఆధారపడిన" అనేటట్టి ఆయన ఒక వ్యాసం వ్రాస్తూ, ఆధునిక సమాజంలో ఏ దేశమూ స్వయం సమృద్ధి విధించి ఉద్యోగ స్వయం పోషకత్వం సాధించలేదని పేర్కొన్నారు. అయితే మన దేశంలోని వనరులను ఆధారంగా చేసుకొని పరిశోధనకు ఎగుమతులు అభివృద్ధిచేసి, తద్వారా మనకు కావలసిన దిగుమతులు మనం చేసుకొనాలని శ్రీ భగత్ అన్నారు.

"యంత్రాలు, ముడిసరుకులతోబాటుగా యింకా మనం ఆహారధాన్యాలు కూడ దిగుమతి చేసుకొంటూవుంటే స్వయంపోషకత్వం సాధించజాలము. పైకి కనబడుతున్నంతగా మనకు ఆహారకొరకు యితర దేశాలపై ఆధారపడ వలసరాలేదు. సరియైన పంటిపండి, ఉత్పత్తి కొద్దిగా పెరిగితే మనకున్నదానితోనే మనం గడుపుకొనగలము."

"వ్యవసాయోత్పత్తి పెంచేందుకు సకల యత్నాలు చేయాలి. వ్యవసాయదారునికి లాభదాయకంగా వుండే విధంగా జాతీయ ఆహారవిధానాన్ని రూపొందించాలి. అందరు లోటుసవరించుకోవాలనేపనస్తత్వం ప్రబలాలి."

"ఆహారధాన్యాల వ్యాపారంలో ప్రభుత్వం అధికత్యవహించే విధంగా. ధాన్యసేకరణను మరింతగా పెంచవలేయాలి. ఒక్కమాటలో చెప్పాలంటే, ఆహారధాన్యాలపంపిణీని సంఘీకరణ చేసేంతత్వరితగతిని ఆహారవిధానంరూపొందాలి."

"ఇప్పుడు మారుతున్న పరిస్థితులదృష్ట్యా ఎగుమతి చేసుకొంటున్న పారిశ్రామిక ముడి సరుకు బదులుగా స్థానికంగా లభ్యమయ్యే వాటితోనే పరిస్థితుల్‌కొనాలి. స్థానిక ముడి సరుకులను పారిశ్రామికంగా వినియోగించే పద్ధతులను కనుగొనటానికి మౌలికంగా పరిశోధనాలయాలు ఏర్పాటు చేయాలి."

"కొంతవరకు మన అవసరాలను తగ్గించుకోనిదే స్వయంపోషకత్వం సాధ్యంకాదు" అని శ్రీ భగత్ వివరించారు. ప్రణాళికా స్వరూపంలో సవరింపులవలన కేవలం రక్షణ సామగ్రి ఉత్పత్తిని అధికం చేయటమే కాక దేశంలో ఆర్థికపరిస్థితిని మెరుగుపర్చటంపై కూడ దృష్టి కేంద్రీకరింపబడుతుందని ఆయన అన్నారు.

# రాశిఫలం

నూతన వ్యవహారం లకు

అక్టోబరు 26 మంగళవారం — ఉదయం. సాయంత్రం గం. 6—37 వరకు నక్షత్రం మంచిదికాదు. తరువాత మంచిది. 27 బుధవారం సాయంత్రం గం. 6—1 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. సాయంత్రం గం. 6—20 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు.

వ్యవసాయాలకు

అక్టోబరు 26 మంగళవారం తిథిమంచిది. సాయంత్రం గం. 6—37 వరకు నక్షత్రం మంచిదికాదు. (వ్యతీపాతయోగం మంచిది) తరువాత మంచిది. (వజ్రయోగం మంచిదికాదు) 27 బుధవారం సాయంత్రం గం. 6—1 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. సాయంత్రం గం. 6—20 వరకు నక్షత్రం మంచిది. (శివయోగం మంచిది). తరువాత సాధారణం (ధ్వాంక్ష యోగం మంచిదికాదు).

(పర్వదినము, దుర్దినప్రవర్తమును గమనించవలెను.)

26. 10. 1965 మంగళ వారం
[శక సం. 1887 కార్తికమాసం 4]

### మేషం

ఈ దినం ఉదయం బాగానే వున్నా, సాయంత్రానికి వృత్తివ్యాపారాల్లో అందోళన కలిగించే పరిస్థితులు యేర్పడతాయి. ఉద్యోగంలో యితరులు చేసిన తప్పులకు కూడా మీరే బాధ్యతవహించవలసివస్తుంది. ఆస్వినీ నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

### వృషభం

వృత్తివ్యాపారాల్లో మీరు అనుకొనేది ఒకటి, జరిగేది మరొకటి కావచ్చును. కాని మీకు నష్టం యేమీ కలగదు. కోర్టు వ్యవహారాల్లో ప్రతికక్షుల అడ్డుపడి పెరుగుతుంది. ఆరోగ్యం ప్రస్తుతం బాగావున్నా, నిర్లక్ష్యం చేయరాదు. మృగశిరనక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

### మిథునం

ఆదాయం బాగానేవున్నా, రావలసిన డబ్బు సమయానికి అందకపోవడంవలన యిబ్బంది కలుగుతుంది. వృత్తిరీత్యాచేసే ప్రయత్నాలు కొంచెం శ్రమమీద ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. పునర్వసూనక్షత్ర జాతకులకు మాత్రం అంత బాగా ఉండదు.

### కర్కాటకం

వృత్తిలో మాతనావకాశాలు లభించక పోవచ్చును. కాని ఆప్పటి వ్యవహారాల్లోనే అభివృద్ధిని సాధించగలరు. ఆర్థిక వ్యవహారాలు బాగానే ఉంటాయి. బంధువుల వ్యవహారాల్లో మీ కృషి ఫలిస్తుంది. ఆశ్లేషానక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగావుంటుంది.

### సింహం

అదాయంమాట యెలాగవున్నా, అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మీరు మొగమాటాంకులోంగిపోవడంవలన ముప్పుందు యిబ్బంది కలుగుతుంది. మఘా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

### కన్య

వృత్తివ్యాపారాల్లో కొంతమంది [illegible] ప్రయత్నించడం [illegible] ఉంటుంది సాధనములు [illegible] వ్యవహారాలు కూడ కొంచెం లాభిస్తాయి. సంతోషకరమైన వార్తలు వింటారు. పునర్వసునక్షత్ర జాతకులకు ఎగిలివారికంటే బాగా ఉంటుంది.

### తుల

కొన్ని వ్యవహారాలు సులువుగానే పనివేరినా, మరికొన్ని వ్యవహారాల్లో చికాకులు కలుగుతాయి. ఉద్యోగంలో మీ ఎదిగిన సంతృప్తికరంగా ఉంటుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. పుష్యకార్యాలు చేస్తారు. విశాఖనక్షత్ర జాతకులకు మాత్రం బాగా అంతగా ఉండదు.

### వృశ్చికం

ఈ దినం శుభాశుభ మిశ్రమంగా ఉంటుంది. ఉదయం మీరు జరిపే వ్యవహారంలోనే సాయంత్రం జరిపే వ్యవహారాలు లాభదాయకంగా ఉంటాయి. ఉద్యోగంలో సిబ్బందితో స్వల్ప బేధాభిప్రాయాలు రావచ్చును. జ్యేష్ఠానక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే అనుకూలంగా ఉంటుంది.

### ధనుస్సు

వృత్తివ్యాపారాల్లో మీరు చేరవలసిన ముఖ్యమైన పనులు ఉదయంపూర్తిచేయడం మంచిది. వ్యాపారంలో కొంతమంది వ్యక్తుల మీమన్మీద నమ్మకం. మోసం చేయడానికి ప్రయత్నం చేస్తారు. మూలానక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

### మకరం

వ్యాపారంలో మీరు యిదివరకు యెంత ప్రయత్నించినా నెరవేరని వ్యవహారాలు యిప్పుడు సానుకూలపడతాయి. ఉద్యోగంలో యేర్పడిన చికాకులు తొలగిపోతాయి అలంకార వస్తువులు కొంటారు. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

### కుంభం

వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా సాగిపోతాయి వృత్తిలో మీకు ముప్పుందు ఉద్యోగులతో సంభాషణలను జరుపుతారు ఉద్యోగంలో మిత్రులకు ఉపకారం చేయగలరు పూర్వాభాద్రానక్షత్ర జాతకులకు

# రాజధాని వార్తలు

## బహుభాషా సంఘం శ్రీ గుమ్మడిచే ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 23 : రవీంద్ర భారతిలో, అంతర్ బహు భాషా సంఘం సాంస్కృతికశాఖకు ప్రఖ్యాత సినీనటుడు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు

బ్రిటిష్‌కోర్టు అడ్వొకేట్ శ్రీ కామరాజు కృష్ణ మూర్తి సభకు అధ్యక్షత వహించారు

శ్రీ గుమ్మడి మాట్లాడుతూ, దక్షిణాదివారు ఔత్తరాహ భాషలను ఔత్తరాహులు, దాక్షిణాత్య భాషలను నేర్చుకొనుటకు ప్రోత్సహం, అవకాశాలు లభింపజెయాలని, అప్పుడే జంగితే, సాంస్కృతిక భావ ఎమ్మేళనానికి దోహదం కాగలదని అన్నారు. అల్మనిష్టానంలో, వివిధ భాషలవారు అనేక వారసీయ భాషలు అధ్యయనం చేయటానికి ప్రోత్సహించే కార్యక్రమం నడుపుటకు శ్రీ గుమ్మడి ఈ సంఘానికి లభినందనలు తెలిపారు.

సంఘం అధ్యక్షులు, శ్రీ కె.జి. శ్రీనివాసన్ సంఘం ఆశయాలను, ఉద్దేశ్యాలను వివరించారు సంఘం ఏర్పడి 10 మాసాలు అయింది సంఘం పురోభివృద్ధిలో ఆసక్తి చూపిస్తున్నందుకు, ఫిలిం నటులకు సంఘం అధ్యక్షులు కృతజ్ఞతలు తెలియజేశారు సంఘం సభ్యులచే, శ్రీ శివరాజన్ రచించిన "సంకెళ్లు" అనే నాటిక ప్రదర్శించబడింది కార్యదర్శి శ్రీ శివరాజన్ వందనసమర్పణలో సభ ముగిసింది.

## హైదరాబాద్‌లో, రెసిడెన్సీలో బస్సుస్టాండ్

### వి బి రాజు ప్రారంభోత్సవం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 22 : ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షుడు శ్రీ వి బి రాజు బన్సాలాయంత్రం, రెసిడెన్సీలో బస్సులు నిలిచే క్రొత్త స్థలానికి ప్రారంభోత్సవంచేస్తూ, రోడ్డు రవాణా సంస్థ, నగరపాలక సంఘం, ట్రాఫిక్ పోలీసు అధికారులు కలిసి ప్రయాణికుల సౌకర్యాలు, బస్సుల వేగము బాగు చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ బస్సులు నిలిచే స్థలాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయమునుంచి రోడ్డు రవాణా సంస్థ నాలుగు ఇక్కట్ల రూపాయలకు కొన్నది ఏటా జంటనగరాలలో బస్సులవల్ల 40 లక్షల రూపాయలు రవాణా సంస్థకు వస్తున్నదనీ, యీ స్థానాన్ని కూడదనుకునే చర్య తీసుకోవలసి వున్నదని శ్రీ రాజు చెప్పారు

రోడ్డు రవాణా సంస్థ కార్యనిర్వహకోద్యోగి శ్రీ వి పి రామారావు స్వాగత మిస్తూ, రెసిడెన్సీలో యీ స్థల సేకరణకు కృషి 1961లో ప్రారంభమై యిప్పటికి ఫలించిందని, ఉస్మానియా విశ్వ విద్యాలయం వారు యీ స్థలం తమకు యిచ్చినందులకు, కృతజ్ఞత తెలిపారు. ఇక్కడ రోజూ లక్షమంది ప్రయాణికులు బస్సులు యెక్కుతూ దిగుతూ వుంటారు. ఇక్కడ నుంచి రాణిగంజికి, 25 నిమిషాలు పడుతుంది బస్సులు తిరగడానికి అయిదు నిమిషాలు పడుతుంది. ఈ ఏర్పాటు చేసినందు వల్ల 20 నిమిషాల్లో బస్సు స్థలం చేరుతుంది క్రమంగా యీ సంస్థ కొన్ని లంతస్తుల భవనాలు కడుతుంది. యాత్రికి వ్యాపారాన్ని నిర్వహించడానికి రోడ్డు రవాణా సంస్థ ఆగిస్తున్నది అని శ్రీ రామారావు వివరించారు

శ్రీ వి బి రాజు బస్సులు నిలిచే స్థలానికి ప్రారంభోత్సవం చేస్తూ కస్తాలు విశాలం చేయటం వల్ల, బస్సుల వేగం పెంచడం వల్ల, కార్లు, లిచ్చాలు నిలిచే స్థలాలు ఏర్పాటు వల్ల హెచ్చుమంది ప్రయాణికులను శీఘ్రంగా బస్సులో తీసుకు వెళ్లవచ్చునని అన్నారు. అయితే యింకా యిలా అన్నారు. ఈ బస్సులను నగరపాలక సంఘం నడుపుదామన కుంది. ఏటా 40 లక్షల నష్టం వస్తుందని వెనక్కు అగ్గింది

రోడ్డులు విశాలం చేయాలి. పాదచారులు రోడ్డు బాటలపై క్రమణలు తొలగించాలి. ఇక్కడ ఒక్క వనం ఉండదగినది. కాని యిక్కడ దుకాణాలు వచ్చాయి. సిటీ కాంగ్రెసు వారివల్ల, యీ స్థలం చారిత్రాత్మకమైనది, ఇక్కడ నుండే రెసిడెంటు నిజాముని తరతరాలు శాసించాడు.

1946లో నానాల్‌నగర్ కాంగ్రెసు ఒరిగిన చోట కార్మిక నివాసాలు కేటాయించబడితే యీ చారిత్రాత్మక స్థలం ప్రయాణికుల సౌకర్యాల దళాల అవటం ప్రజాస్వామ్యంలో సమంగా వుంది, అన్నారు. శ్రీ వి. బి. రాజు మాజీ మెయరు శ్రీ ఎమ్. ఆర్. శ్యామూరావు (జగ్‌డిన్ పర్వాద్, శ్రీ రహ్మత్ అలీ (ఉప మేయరు) నగరపాలకసంఘం సహకారాన్ని తెలుపుతూ మాట్లాడారు. రోడ్డు రవాణా సంస్థ అధికారి శ్రీ కె రామచంద్రా రెడ్డి అభినందనలు తెలిపారు

## కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసు

### మధులిమాయే అప్పీలుపై

న్యూఢిల్లీ, అక్టోబరు 25: పంజాబ్ హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ శ్రీ మధులిమాయే దాఖలు చేసిన అప్పీలుకు ప్రత్యేక అనుమతి ఎందుకు యివ్వరాదో కారణాలు తెలుప వలసిందిగా కోరుతూ భారత ప్రభుత్వానికి, లోక్‌సభ, రాజ్యసభల కార్యదర్శికి సుప్రీంకోర్టు నోటీ జారీచేసింది.

పంజాబ్ హైకోర్టులో శ్రీ మధులిమాయే దాఖలుచేసిన మూడు రిట్ దరఖాస్తులు త్రోసి వేయ బడినాయి.

## హైదరాబాద్‌లో రోడ్లకు నామకరణం

### పదేళ్ల ఆందోళన ఫలితం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 24: మ్యునిసిపల్ కార్పొరేషను ఇంజనీరు శ్రీ డి. గోపాల రెడ్డి, హైదరాబాద్‌లో రోడ్డు, వీధులకు పేర్లను నంబర్లను నిర్ణయించి ఆయా పేర్ల వివరణతో, సైన్ బోర్డులు ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలియ పరిచారు.

పదేళ్ల సైగా రోడ్లకు, వీధులకు పేర్లు నిర్దేశిస్తూ, బోర్డులు ఉంచాలని పౌరులు ఆందోళన సల్పుతున్నారు. కార్పొరేషను దాని అనేక ఉప సంఘాలు తీర్మానములు మాత్రం చేస్తూ కాలక్షేపం చేశాయి.

వివాదాలు రాకుండా ఉండేందుకు, వీధులకు ఎట్టి పేర్లను ఉంచ కుండా నంబర్లను ఏర్పాటు చేస్తున్నారు. హిమాయత్ నగర ప్రాంతంలో ప్రథమంగా ప్రయోగాత్మక చర్యగా రోడ్ల పేర్లతోటి, వీధులనంబర్లతోను సైన్ బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ బోర్డులపై ఆ ప్రాంతం మ్యునిసిపల్ సర్కిల్ బ్లాకు ఆ ప్రాంతంలోని యుండ్ల మునిసిపల్ నంబర్ల సూచనలు కూడా వుంటాయి. ప్రథమంలో ఇంగ్లీషుతోనే వ్రాశారు. ఇంగ్లీషు లోనూ, తెలుగు లోనూ, లేక ఉర్దూ యెక్కువగా మాట్లాడే ప్రాంతం అయితే ఉర్దూలోనూ సైన్ బోర్డులను పెయింట్ చేయాలని ఉద్దేశిస్తున్నారు.

ఈ ప్రయోగాన్ని పరిశీలించి తమ అభిప్రాయాలను తెలియజేయ వలసిందిగా తంతి తపాలా, గణాంక శాఖ అధికార్లకు, కౌన్సిలర్లకు పుర ప్రముఖులకు శ్రీ గోపాల రెడ్డి విజ్ఞప్తి చేశారు. వీరిచ్చే సూచనలను దృష్టిలో పెట్టుకొని పట్టణంలోని అన్ని రహదార్లకు నామకరణం చేస్తామని ఆయన చెప్పారు.

రోడ్లకు, వీధులకు పేర్లపు నంబర్లను వ్రాసిన బోర్డులు అన్నీ తయారైతే కొత్త నగర వాసులకే కాక, తపాలా అధికార్లకు కూడా గొప్ప బెడద తప్పి పోగలదు.

ఒకప్పుడు తపాలా అధికార్లు యీ కార్యానికి సంపూర్ణ సహకారాన్ని అంద జేస్తామనీ, రోడ్లకు పేర్లు పెట్టి బోర్డులు నిలబెట్టుటకు ఖర్చును కూడా పంచుకోగలమని తెలిపింది.

## పరద బాధితులకు ద్రవ్య సహాయం పెంపు

హైదరాబాద్, అక్టోబర్ 24— పునరావాసానికి అవసరమైన ఆర్థిక సహాయం అందజేయడం ద్వారా, వరద బాధిత ప్రజల కష్టాలు తొలగించటానికి సాధ్యమైన అన్ని చర్యలనూ ప్రభుత్వం గైకొంటున్నదని, రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేడిక్కడ చెప్పారు.

రెవెన్యూ శాఖ కేటాయించిన 22,780 రూపాయలను, ఇటీవలి వరదలకు గురి అయిన ప్రజలకు, ఆయన, నేటి ఉదయం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పంచి పెట్టారు. శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి అధ్యక్షత వహించారు.

గత నెలలో కురిసిన భీకరమైన వర్షాల వల్ల జంట నగరాలలోని పల్లపు ప్రాంతాలలో వుండే వందలాది ప్రజలకు చిక్కులు కలిగాయి. కార్పొరేషన్ అధికారులు కూడా వారికి అవసరమైన సహాయం అందజేశారు.

వరద బాధితులకు సహాయంగా యిచ్చే మొత్తాలను 30 రూపాయలనుంచి 50 రూపాయలకు పెంచటం జరిగిందనీ, కలెక్టర్లు ఆయా మొత్తాలను మంజూరు చేయవచ్చుననీ శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు. కుటుంబాని కొక్కింటికి యివ్వబడే ఈ మొత్తం, వరద బాధితులకు ఎంతగానో సహాయపడగలదన్నారు.

ఏటా వరదలకు గురి అవుతున్న పల్లపు ప్రాంతాలలో వుండే జంటనగరాల ప్రజలు ప్రభుత్వం నిర్మించిన గృహాలలోకి మారాలని ఆయన కోరారు. పల్లపు ప్రాంతాలలోనే నివసించి, ఏటా కష్టాలకు గురికావటం మంచిది కాదన్నారు.

ఆహార విషయం పరిస్థితిని గురించి ప్రస్తావిస్తూ, స్వల్పమైన ఇబ్బందులను గురించి పట్టించుకోకుండా, దేశాన్ని ఆహార స్వయం సమృద్ధం చేసేందుకు, రైతులు ఉత్పత్తి పెంచాలని మంత్రి చెప్పారు. కొన్ని దేశాలు భారత్‌కు ఆహార పదార్థాల సరఫరా నిలిపి వేయడం దృష్ట్యా, స్వయం సమృద్ధి లక్ష్య సాధనతో ప్రభుత్వానికి అండగా నిలవదగిన ముఖ్యవ్యక్తి రైతేనని ఆయన చెప్పారు.

ఆహార కొరతను ఎదుర్కొన గలిగేందుకు, అందరికీ ఆహార ధాన్యాలు సక్రమంగా అందేటందుకు, రేషనింగు అవసరమని ప్రభుత్వం భావిస్తున్నదని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు. ఆహార పదార్థాల పంపిణీలో ఎక్కడో ఏదో లోపం వుందని ప్రభుత్వం తెలుసుకున్నదన్నారు.

అధ్యక్షత వహించిన శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి మాట్లాడుతూ, వసతి గృహాల నిర్మాణం నిమిత్తం, జంట నగరాలలో ఖాళీ స్థలాలు మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అంతకు ముందు, జిల్లా కలెక్టర్ శ్రీ వాసుదేవరావు మాట్లాడుతూ, పేద ప్రజానీకానికి శాశ్వతమైన గృహ వసతులు ఏర్పాటు చేయ వలసిన అవశ్యకతను గూర్చి నొక్కి చెప్పారు.

## నవంబరు 13 న రక్షణమంత్రి హైదరాబాద్ రాక

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 24 : రక్షణ మంత్రి శ్రీ చవాన్, నవంబరు 13 న యిచ్చటకు రాగలరని అందిన సమాచారంవలన తెలుస్తున్నది.

## హవల్దార్ పోతరాజుకు తెనాలిలో ఘనస్వాగతం

తెనాలి, అక్టోబరు 24: తెనాలికి సమీపంలోగల నిజాం పట్నానికి చెందిన హవల్దార్ పోతరాజుకు నేడిక్కడ రైల్వే స్టేషన్‌వద్ద బ్రహ్మాండమైన స్వాగతం ఇచ్చారు. రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ ఎ. సత్యనారాయణ, డెప్యూటీసోల్జర్ బోర్డు చెయిర్మెన్ శ్రీ ఎ. హనుమంతరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎం. కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ రావిపాటి ఆంజనేయులు, సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు శ్రీ కె. రెడ్డమ్మచౌదరి, శ్రీ ఎన్. వెంకట్రావు, శ్రీ జె. శివరామకృష్ణ ప్రభృతులు శ్రీ పోతరాజుకు ఘనస్వాగతం ఇచ్చారు.

అనంతరం ఆర్. డి. ఒ. కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సభకు పూరేగింపు శ్రీ పోతరాజును తీసుకువెళ్లారు. రెడ్‌క్రాస్ కార్యదర్శి శ్రీ రెడ్డి బట్టులు సభికులకు స్వాగతం చెప్పారు. తెనాలిశాఖ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి సభకు అధ్యక్షతవహించారు. శ్రీ పోతరాజును పెక్కు సంఘాలు పూలమాలలతో సత్కరించినవి.

శ్రీ పోతరాజు తనకు అభించిన అపూర్వ స్వాగతానికి రెడ్‌క్రాస్ సొసైటీవారికి, ప్రజలకు అభినందనలు తెలుపుతూ సైనిక ప్రతినిధిగా తాపీసన్మానాన్ని స్వీకరిస్తున్నానని తనకు స్వాగతం చెప్పడానికి వచ్చిన వేలాది ప్రజలను చూసి తన హృదయం ఆనందంతో ఉప్పొంగి పోయినదని అన్నారు.

సెప్టెంబర్ 5 వ తేదీ రాత్రి తమ బృందం పాక్ జెట్ విమానాన్ని ఏ విధంగా కూల్చి వేసినదీ ఆయన వివరించారు. రెండు వారాల తర్వాత సైన్యాధికారి తనవద్దకు వచ్చి వీరచక్రాన్ని బహూకరించారని ఆయన తెలిపారు.

తెనాలి రెడ్‌క్రాస్ సొసైటీ, ప్రజలు ఒకటిన్నర ఎకరాలను శ్రీ టి. పోతరాజుకు బహుమానంగా ఇచ్చినట్లు ఆర్. డి. వో. ప్రకటించారు.

శ్రీ అద్దంకి వెంకటేశ్వర్లు 58 రూ. లు శ్రీ కల్లూరి గురుమూర్తి 20 రూపాయలు, శ్రీ పోతరాజుకు ఇవ్వగా ఆయన ఆ మొత్తాన్ని రక్షణ నిధికి సమర్పించారు. శ్రీయుతులు ఎన్. వెంకట్రావు, ఎ. గోపాలకృష్ణమూర్తి, వి. సత్యనారాయణరావు, కె. రెడ్డమ్మ చౌదరి, ఆర్. అంజనేయులు, ఎ. రామారావు, సై. వెంకట్రావు, వి. హనుమంతరెడ్డి ప్రభృతులు సభలో ప్రసంగించారు. శ్రీ పోతరాజును ప్రశంసిస్తూ శ్రీ అత్తోటరత్నకవి పద్యాలు చదివారు. శ్రీ కల్లూరి కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

లజపతిరాయ్ మెమోరియల్ క్లబ్‌లో జరిగిన మరొక సభకు శ్రీ ఎస్. వెంకటరావు (ఏం. ఎల్. ఎ.) అధ్యక్షత వహించారు. హవల్దార్ పోతరాజు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. క్లబ్ కార్యదర్శి శ్రీ ఎ. అహోబలరావు శ్రీ పోతరాజుకు 116 రూపాయలు బహూకరించగా, ఆయన ఆ మొత్తంలో 50 రూపాయలను రక్షణ నిధికి సమర్పించారు. శ్రీయుతులు వి. సుబ్బారావు, సిహెచ్. పరమయ్య, కె. బాలారావు, ఏం. బాబూరావు, కోడాలిపిరయ్య ఈ సభలో ప్రసంగించారు. (స్వ. వి.)

## విల్సన్ రొడీషియా ప్రయాణం

లండన్, అక్టోబర్ 24—రొడీషియా స్వాతంత్ర్యం విషయంలో ఏర్పడిన ప్రతిష్టంభన తొలగించేందుకై వ్యక్తిగత ప్రయత్నం చేయటానికి, బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్ నేడిక్కడనుంచి రొడీషియా బయలుదేరి వెళ్లారు.

రొడీషియా బయలుదేరే ముందు శ్రీ విల్సన్ బ్రిటిష్ రాణితో 15 నిముషాలపాటు సంభాషణలు జరిపారు.

కామన్వెల్త్ కార్యదర్శి అర్థర్ బాటన్‌తితో సహా శ్రీ విల్సన్ రొడీషియా ప్రధాని శ్రీ ఇయాన్ స్మిత్‌తో, పరిష్కారానికై తుది ప్రయత్నంగా చర్చలు జరుపుతారు.

ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ మనోహర్ పర్వాద్ ఈనెల 20 వ తేదీన ప్రధాన న్యాయమూర్తిగా రాజభవన్‌లో సమాణ స్వీకారం చేశారు. గవర్నర్ శ్రీ పట్టం తానుపిళ్లై సమాణస్వీకారం చేయించారు.

## అనధికార విద్యా సంస్థలను క్రమబద్ధం చేయటానికి బిల్లు

### విద్యామంత్రిత్వశాఖచే తయారీ : ఉపాధ్యాయ నియోజక వర్గాల రద్దుకు న్యాయశాఖ సమ్మతి

న్యూఢిల్లీ, అక్టోబరు 25 :

అనధికార విద్యా సంస్థల చర్యలను క్రమబద్ధం చేసేందుకు కేంద్ర విద్యాశాఖ ఒక సమగ్ర బిల్లును తయారు చేస్తున్నది.

ఈ విషయమై కేంద్ర విద్యాశాఖ, న్యాయశాఖలో సంప్రదిస్తున్నది.

విద్యాసంస్థలతో సంబంధం కలిగివున్న అవినీతిపరులను తొలగించటానికి సత్వర చర్యలను తీసుకొనాలని విద్యామంత్రుల కేంద్ర సలహామండలి గతసంవత్సరం జరిపిన సమావేశంలో సూచించింది.

అధికారుల అనుమతిలేనిదే ఏ విద్యాసంస్థ ప్రారంభించబడరాదని, యిప్పుడు తయారులో వున్న బిల్లులో ఒక నిబంధనగా వుంటుందని అనుకొంటున్నారు. ప్రతి ప్రయోజనం విద్యా సంస్థ కూడ విద్యార్థులను చేర్చుకొనటంలోను, పరీక్షలు నిర్వహించటంలోను, డిగ్రీలు మొదలు లువ్వటంలోను ఒక స్థాయి కలిగి వుండాలని గూడ యీ బిల్లులో ఒక నిబంధన విధించబోతున్నారు.

విద్యావిషయాల కేంద్ర సలహామండలి సూచించినట్లుగా శాసనసభలకు ఉపాధ్యాయుల నియోజకవర్గాలను రద్దుచేసేందుకు న్యాయశాఖ అంగీకరించింది. ఈ విషయంలో అత్యున్నతస్థాయిలో యింకా ఒక నిర్ణయం చేయవలసి వున్నది.

## సమితి బలహీనతకు నిదర్శనం

### మండలి సమావేశంపై చాగ్లా వ్యాఖ్య

న్యూఢిల్లీ, అక్టోబర్ 24—కాశ్మీర్ సమస్య చర్చించటానికి రేపు జరుగనున్న భద్రతా మండలి సమావేశం, బలహీనతవల్ల సమితి గైకొంటున్న మరొక చర్య అని, కేంద్ర విద్యా మంత్రి శ్రీ చాగ్లా నేటి సాయంత్రం ఇక్కడ అన్నారు.

ఐక్యరాజ్యసమితి దినోత్సవాలను ప్రారంభిస్తూ సమితి శ్రీ భుట్టోకోసం, పాకిస్తాన్ కోసం నిలిచివుండలేదని శ్రీ చాగ్లా అన్నారు. భారత్ పాకిస్తాన్ పోరుపై భద్రతా మండలి తీర్మానం 'నిస్పక్షంగా, ఖచ్చితంగా' వున్నదనీ, శ్రీ భుట్టో ఉత్తర్వు ప్రకారం తిరిగి మండలి సమావేశం కావలసిన కారణమేమీలేదని శ్రీ చాగ్లా అన్నారు.

పోరు విరమణ తీర్మానంలోని మొట్ట మొదటి బాధ్యతను కూడా పాకిస్తాన్ నిర్వర్తించలేదని శ్రీ చాగ్లా అన్నారు. అంతే కాక, గత నెలతో పోరు విరమణ అమలులోనికి వచ్చిన తర్వాత పాకిస్తాన్ 500 సార్లు ఉల్లంఘనలు జరిపిందన్నారు.

పోరు విరమణ సాధించబడితే తప్ప, సేనల ఉపసంహరణ, ఉభయ దేశాల మధ్య సంభాషణలు జరిపే వీలులేదన్నారాయన.

భారత్‌లో అంతర్భాగమైన కాశ్మీర్‌ను గురించి పాకిస్తాన్‌తోగాని, మరే ఇతర దేశంతోగాని సంభాషణలు జరిపే వీలులేదని భారత్ స్పష్టంగా చేసిందని శ్రీ చాగ్లా చెప్పారు.

ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమ్యాధికారాల విషయంలో రాజీకై భారత్‌పై తేబడగల ఒత్తిడిని నిరోధించాలని, శ్రీ చాగ్లా సమితికి విజ్ఞప్తి చేశారు. ప్రపంచంలో శాంతిని కాపాడటం, యుద్ధంలేని ప్రపంచాన్ని సాధించటం సమితి ప్రప్రథమ లక్ష్యమనీ, దురాక్రమణను నిరోధించటం ద్వారా సమితి ఆ లక్ష్యాన్ని సాధించగలుగుతుందనీ ఆయన చెప్పారు.

దురాక్రమణను ఖండింపగల శక్తి సమితికి లేకపోయినట్లయితే ప్రణాళిక ప్రకారం సంక్రమించిన పాత్రను సమితి నిర్వహించవలదని శ్రీ చాగ్లా అన్నారు.

మానవుని గౌరవం కాపాడటంలో కూడా, సమితి, ప్రణాళికా ప్రకారం సంక్రమించిన బాధ్యత నిర్వహించటంలో విఫలమైందని కేంద్ర విద్యా మంత్రి అన్నారు.

## సైప్రస్‌లో విల్సన్

నికోసియా, అక్టోబర్ 25 : రొడీషియా వెడుతూ బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ హెరాల్డ్ విల్సన్ నిన్నరాత్రి సైప్రస్ చేరుకున్నారు. రాత్రి అక్కడ గడిపి ఉదయమే ఆయన బయలుదేరుతారు.

## భారత్, పాక్ యుద్ధంలో సమితి జోక్యం అనవసరం

### దానికదే ఆగిఉండేదని డీన్ అచిసన్ అభిప్రాయం

వాషింగ్టన్, అక్టోబర్ 25 : భారత్—పాక్ పోరాటంలో ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని ఉండవలసిందికాదనీ, ఆ సంఘర్షణను సహజ పర్యవసానానికి దారితీసేట్లుగా వదలివేసి ఉండవలసిందనీ అమెరికా విదేశాంగ శాఖ మాజీమంత్రి డీన్ అచిసన్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

టెలివిజన్‌లో నిన్నరాత్రి ప్రసంగిస్తూ దవుత్యకార్యకలాపాలలో ఐక్యరాజ్య సమితి అత్యంత ప్రధానం, ఉపయోగకరం అయినట్టి సాధనమనీ, అయితే ప్రపంచ ప్రభుత్వ వ్యవస్థగా ప్రయోజనకరం కాదనీ ఆయన అన్నారు.

భారత—పాకిస్తాన్ వివాదం వంటి సందర్భాలలో, సమితి జోక్యం చేసుకోవటం కన్నా, ఉభయపక్షాలను పోరాడుకోనివ్వి ఉండవలసిందని ఆయన అన్నారు. "ఇట్టి సంఘర్షణలను వాటి సహజ పర్యవసానం వరకు కొనసాగనిస్తే ఆ దేశాలలో కొన్ని అయినా తమ చర్యల విషయంలో జాగ్రత్తగా యోచించుకొంటాయనీ ఆయన వివరించారు.

ఇట్టి సందర్భాలలో ఇతరులు జోక్యం చేసుకొని పోరాటం మానవలసిందంటూ చెప్పటంతో ఓడిపోయే పక్షాలవారు మరింత మొండి వైఖరిని అవలంబిస్తారని ఆయన అన్నారు.

## రావల్పిండి. ఢిల్లీలతో సమితి సేనాని చర్చ

### ఉథాంట్ సూచనకు పాకిస్తాన్ ఆమోదం

కరాచీ, అక్టోబరు 24 : సైనికదళాల ఉపసంహరణ విషయంలో పాకిస్తాన్, భారత దేశాలు ఒక అంగీకారానికి రావటంలో బ్రెజిల్‌కు చెందిన సైనికాధికారి ఒకరు తోడ్పడాలంటూ సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ చేసిన సూచనను పాకిస్తాన్ నేడు ఆమోదించిందని ఆసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ పాకిస్తాన్ ప్రకటించింది.

భద్రతా మండలి సెప్టెంబరు 20వతేదీన ఆమోదించిన తీర్మానంతో సూచించిన ప్రకారం సైనిక దళాల ఉపసంహరణనుగూర్చి చర్చించేందుకు పశ్చిమాసియాలోని సమితి సైనిక దళాధికారి మేజర్ జనరల్ సీసెంట్ సర్మెంటో రావల్పిండి, ఢిల్లీ నగరాలకు వెళ్లి రావాలని ఉథాంట్ ప్రతిపాదించారు.

ఉథాంట్‌కు పంపిన సమాధానంలో అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ ఈ సూచనను ఆమోదించారని పాకిస్తాన్ వార్తా సంస్థ తెలియజేసింది.

# సమైక్యంగా విద్రోహ చర్యల ప్రతిఘటన

## ఆఫ్రికా దేశాల అధినాయక సభ తీర్మానం

అక్రా, అక్టోబర్ 25 : ఆఫ్రికా సమైక్యతా సాధనసంస్థకు చెందిన దేశాల అధినాయకుల సమావేశంలో సమైక్య ఆఫ్రికా ప్రభుత్వ స్థాపనకు ఘనా అధ్యక్షుడు ఎన్ క్రుమా ప్రతిపాదనపై నేడుచర్చకొనసాగుతుంది.

అధినాయక సమావేశం నేటితో సమాప్తం కావలసి ఉన్నది.

నిన్నరాత్రి మూడు గంటలవేళ చర్చించిన అనంతరం సమావేశం నేటికి వాయిదా పడినది. ఆఫ్రికాదేశాల సమైక్య ఎన్ క్రుమా సూచించిన రీతిలో కాక మరొక పద్ధతిలో ఉండాలని గినీ అధ్యక్షుడు సెకోటూరే నిన్నరాత్రి చర్చలో అన్నారు. కామెరూన్ అధ్యక్షుడు ఈ ప్రతిపాదనను వ్యతిరేకించారు.

రాజకీయ శబ్దాలు, విద్రోహచర్యల గురించి ఈ సమావేశం తీక్ష్ణంగా ఆక్షేపించిన తీర్మానాన్ని అధికార ప్రకటనగా జారీచేశారు.

ఆఫ్రికా సమైక్యతా సాధన సంస్థ సభ్య దేశాలకు వ్యతిరేకంగా జరిగే విద్రోహ చర్యలకు తమ దేశాలలో స్థావరాలుండటాన్ని ఏవిధంగా సహించబోమని అధినాయకులు ప్రకటించారు.

విదేశీశక్తుల ప్రోత్సాహంతో ఆఫ్రికా దేశాలకు వ్యతిరేకంగా జరిగే విద్రోహచర్యలను సమైక్యంగా ప్రతిఘటించాలని కూడా వారు నిర్ణయించుకొన్నారు.

ఆఫ్రికా దేశాల మధ్యగల వివాదాలను, ముఖాముఖి చర్చలద్వారాను, సభ్యదేశాల సమాలోచనలద్వారాను పరిష్కరించుకోవాలని వారు నిర్ణయించారు.

ఒక దేశానికి వ్యతిరేకంగా మరొదేశం రేడియోలు లేక పత్రికలద్వారా ప్రచారం సాగించరాదనీ, విభేదాలను చర్చల ద్వారా, మధ్యవర్తిత్వంద్వారా తమలో తాము పరిష్కరించుకోవాలని కూడా వారు అంగీకరించారు.

## కృష్ణానదిపై కొత్త వంతెన

హైదరాబాద్, అక్టోబర్ 25 : కృష్ణానదిపై పెదగుంటపల్లి—వాడపల్లి దేవుడు రు. 60 లక్షలతో ఒక వంతెన నిర్మించడానికి అంచనాలు తయారుచేయబడినవి. ఈ వంతెన నిర్మాణ నిమిత్తమై నాగార్జునసాగర్ నిర్మాణ మండలి పట్టణంలో పరిశీలిస్తుంది.

నాగార్జునసాగర్ దగ్గర పడిపోయిన వంతెన స్థానే మళ్లీ అక్కడే ఒక వంతెన నిర్మాణమవటం లేదనీ, ఈ స్థలానికి దిగువ నాలుగైదు కిలోమీటర్ల దూరంలో మరో వంతెనను కృష్ణానదిపై నిర్మించాలని ఈ విషయమై నాగార్జున సాగర్ నిర్మాణ మండలి ఆదేశించింది. దాని ప్రకారమే ఈ క్రొత్త వంతెన నిర్మాణానికి అంచనాలు, పథకాలు తయారుచేయబడినాయి.

## నలుగురు పాక్ సైనికుల హతం

(1 వ పేజీ తరువాయి)

కెరన్, టిత్వాల్, ఉరూరి, పూంచ్, మెంధార్ మొదలగు ప్రదేశాలు, ఆఖ్నూర్, జోడేపీర్ రంగాలపంపు తెలిశాయి.

### అంతర్జాతీయ హద్దు అతిక్రమణ

అక్టోబరు 22 న సియాల్కోటు అంతర్జాతీయ సరిహద్దుకు దాటి మన స్థావరాలైన హిందూర్, కోటుకు ఉత్తర, దక్షిణాలుగా కొంత దూరంలో "ఇదేమి" ఉండటాన్ గమనించి వారిని హెచ్చరించారు. ఈ "హెంటూమాన్‌కోట్" పాకిస్తాను నైరుతిగా లాహోర్‌రంగంలో ఉన్నది. భారత సేనల హెచ్చరింపులతోనే వీరు ఆ పర్యాయం వెనుతిరిగి వెళ్లి పోయారు.

లాహోర్‌రంగంలో పాకిస్తాన్ 14 సార్లు యుద్ధ విరమణ ఉల్లంఘనలు చేశారు. శత్రువు మధ్యరకం మెషీన్ గన్‌లతోను, తేలికరకం మర తుపాకులతో రెండు అంగుళాల ఫిరంగులతోను కాల్పులు చేశాడు. ఈ కాల్పులు "జర్నైల్‌పూర్"లో "రైలుస్టేషన్"లకు నైరుతి దిశకు కొంచెం దూరంగాగల ప్రాంతంలో జరిగాయి. పాకిస్తాను వాయువ్య దిశలోను జరిగాయి.

అక్టోబరు 23 వ తేదీనాడు 3 పాకిస్తాన్ విమానాలు రణవీర్‌సింగ్ పూరాకు దక్షిణంగా గల మన స్థావరాల మీదుగా ఎగిరాయి. అదేరోజున రణవీర్‌సింగ్ పురాకు వాయువ్యంగా పాకిస్తానీయ కండకాలు శత్రువుతో కనిపించారు.

రాజస్థాన్‌లో కూడా అక్టోబర్ 24 నాడు రెండు శత్రు విమానాలు "ఘోటారు" "ఆచల్"లం మీదుగా ఎగిరాయి.

యుద్ధవిరమణ ఉల్లంఘనలపై సమితి సరిగ్గా పరిశీలించి పరిష్కారం చేయడం జరిగింది.

## మరమగ్గాలపై మెహతా సంఘం సిఫారుసులు

### కేంద్రం ఏ నిర్ణయం చేయలేదని సంజీవయ్య వివరణ

హైదరాబాద్, అక్టోబరు 25: మరమగ్గాల విషయంలో లోకేష్ మెహతా సంఘం చేసిన సిఫారుసులపై కేంద్ర ప్రభుత్వం యింకనటికీ ఎట్టి నిర్ణయమూ చేయలేదనీ, కేంద్ర కార్యనిర్వాహక మంత్రి శ్రీ డి. సంజీవయ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత పారిశ్రామికుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యకు వ్రాసిన లేఖలో సెలవిచ్చినట్లు తెలిసింది.

కేంద్ర ప్రభుత్వం మెహతా సంఘం సిఫార్సులను ఆమోదించిందంటూ వచ్చిన వార్తలపై శ్రీ కోటయ్య సుస్పష్టంగా కేంద్ర మంత్రి పై విధంగా తెలియజేశారు.

## ఢిల్లీలో

ఇండొనీసియా లో:

# చైనా తరహా 'రైతు విప్లవానికి' కమ్యూనిస్టుల ప్రయత్నాలు

టోక్యో, అక్టోబరు 25.

ఇండొనీసియా కమ్యూనిస్టుపార్టి పూర్తిగా అజ్ఞాతోద్యమ రీతులను అవలంబించి చైనీస్ తరహా "రైతుల తిరుగుబాటు"ను ప్రారంభించే అవకాశం ఉన్నదని జపాన్ విదేశాంగ శాఖ అత్యున్నత అధికారి ఒకరు నిన్న ఇక్కడ వ్యాఖ్యానించారు.

ఆయన ఇంకా యిలా అన్నారు : ఇండోనీసియా కమ్యూనిస్టుపార్టి పటిష్ఠమైనది. అంతకంటే బలవత్తరమైన సైనికవర్గం చర్యలకు ఆ పార్టి బాగా దెబ్బతిన్నది. అయినా ఆ పార్టి పూర్తిగా అజ్ఞాతవాసానికి పోయి, చైనా కమ్యూనిస్టుల పద్ధతిలో "రైతుల తిరుగుబాటు"ను ప్రారంభించే అవకాశం ఇప్పటికీ ఉన్నది.

జపాన్ విదేశాంగశాఖలో ఆగ్నేయ ఆసియా వ్యవహారాల విభాగం ప్రధానాధికారి శ్రీ అకిరా డియూచి స్వయంగా ఇండోనీసియా పరిస్థితిని పరిశీలించే నిమిత్తం ఒకరోజు వెళ్ళి నాలుగురోజులు అక్కడ గడిపి వచ్చారు.

ఆయన ఈ క్రింది విషయాలు పేర్కొన్నారు : భారీఎత్తున ఆయుధాలు కమ్యూనిస్టులకు కైవసమైనాయన్న వార్తలు ధృవపడలేదు.

"ఎయత్నాంలోవలె దేశవ్యాప్తంగా గెరిల్లా యుద్ధాన్ని ప్రారంభించటానికి అగత్యంగా ఆయుధాలు ఇండోనీసియా కమ్యూనిస్టులకు లేవు

'అయితే కమ్యూనిస్టులు ఉద్యమవాదంలోకి పోయి రైతుల తిరుగుబాటును ప్రేరేపించవచ్చు

సెప్టెంబర్ 30 తిరుగుబాటుయత్నం విఫలం కావటంతో ఇండోనీసియా కమ్యూనిస్టుపార్టీ బాగా దెబ్బతిన్నది. ఆ పార్టీ బలాన్ని పూర్తిగా నిర్మూలించేవరకు ఇండోనీసియా సైన్యం ప్రస్తుత చర్యలను విరమించదు.

కొన్ని జిల్లాలలో కమ్యూనిస్టుపార్టీని ఇప్పటికే పూర్తిగా తుడిచిపెట్టేశారు.

ఇండోనీసియా ప్రభుత్వం తిరిగి క్రమంగా అధికార కార్యకలాపాల నిర్వహణను ప్రారంభించింది.

ఇండోనీసియా సైన్యం విదేశాలతో తిరిగి సంబంధాలు నెలకొల్పుకొంటున్నది.

అయితే ప్రస్తుతానికి నిర్వాధికారాలు సైన్యం చేతుల్లో ఉన్నాయి.

## వార్తల సెన్సారింగ్

జకార్తానుంచి విదేశీ విలేఖరులు పంపే వార్తలను సైన్యాధికారులు సెన్సార్ చేస్తున్నారు. అధికారికంగా ఈ విషయం ప్రకటించలేదు. కాని కేబుల్ ప్రసార కార్యాలయంలో వార్తల సెన్సారింగ్ జరుగుతున్నట్లు సైనికవర్గాలవారు పేర్కొంటారు.

## సింగపూర్‌తో వాణిజ్యానికి జకార్తా నిరాకరణ

సుమారు మార్చిదీ పద్ధతులపై సింగపూర్‌లో వాణ్యం పునరుద్ధరణను ఇండోనీసియా నిరాకరించింది.

సింగపూర్ మలేషియాల ప్రత్యేక సమ్రాజ్యవాదుల పలుకుబడిలో ఉన్నంత కాలం ఇండోనీసియా పొరబాట్ల కొనసాగిస్తుందని జకార్తా రేడియో మంగళవారం ప్రకటించింది.

సుమారు నూర్చిపిపట్టతోపై ఇండోనీసియాలో వాణిజ్యం తిరిగి ప్రారంభించాలన్న సంకల్పాన్ని సింగపూర్ ప్రభుత్వం మొన్న రాత్రి ప్రకటించింది. తమదేశ భద్రతకు భంగకరంకావిధంగా లట్టి వాణిజ్యంపట్ల తమకేవిధమైన అభ్యంతరం లేదని మలేసియా ప్రభుత్వం ప్రకటించింది.

# ఢాకాలో భారత వ్యతిరేక ప్రదర్శనల వైఫల్యం?

న్యూఢిల్లీ, అక్టోబర్ 24: గత శుక్రవారం నాడు ఢాకాలో ముస్లింలీగు ఏర్పాటుచేసిన "భారత్ అణుచివేత దినం (ప్రదర్శనం)"గురించి భారత డిప్యూటీ హైకమిషనర్ పత్రసంపాదకులకు ప్రభుత్వానికి ఎట్టి నివేదికా అందలేదు.

ఢాకా న్యూఢిల్లీల మధ్య కమ్యూనికేషన్లు సరిగా లేకపోవటమే ఇందుకు కారణం. అయితే మూడవ పక్షంద్వారా ప్రభుత్వానికి అందిన నివేదికనుబట్టి చూస్తే ప్రదర్శనలు చెప్పుకోతగినంతగా జరిగినట్లు తోచదు.

ఈ ప్రదర్శనల పట్ల తూర్పు బెంగాల్ ముస్లింలందుగల నిర్లిప్తత విముఖత్వమే ఇందుకు కారణం. అయూబ్ ప్రభుత్వపు కుతంత్రాలన్నీ అక్కడి ప్రజలందుగల ద్వేషం, వ్యతిరేకతల్యం కొనసాగించాలనే వారి లభిషాలో ఈ ప్రదర్శనం వైఫల్యానికి కారణంగావచ్చునని లభిజ్ఞవర్గాల వారి భావన.

—:o:—

# ధాన్యం బస్తాలు స్వాధీనం

బెంగాలు, అక్టోబర్ 25 : నిన్న కుమిల్లా జిల్లా నరిహల్బార్లో, 3000 రూపాయల ధాన్యపు బస్తాలను దొంగిలించి, లారీని పోలీసులు వెన్నాడి లారీలో ధాన్యం స్వాధీనం చేసుకున్నారు. లారీలో ఉన్న నలుగురు మనుష్యులు పొంగనుంగా జిల్లా బయటకు ధాన్యం చేరవేయటానికి ప్రయత్నించారని అనుమాన.

# పాక్ భారీప్రాజెక్టులకు సోవియట్ సహాయం

కరాచీ, అక్టోబర్ 25 : పాకిస్తాన్ తృతీయ పంచవర్ష ప్రణాళికలోని 30 భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి సోవియట్ యూనియన్ సహాయం చేస్తుంది.

ప్రస్తుతం పాకిస్తాన్‌లో పర్యటిస్తున్న సోవియట్ నిపుణుల బృందం నాయకుడు వి.ఎస్. యూకాబెనాక్ నిన్న రావల్పిండిలో పై విషయం ప్రకటించారని పాక్ వార్తా సంస్థ పేర్కొన్నది. పాకిస్తాన్‌కు ఉక్కు, కర్మాగారాలు, విద్యుదుత్పాదన కేంద్రాలు లేవుం లభిస్తాయి, రేడియో ప్రసారాల కేంద్రాలు స్థాపన, విమానాశ్రయాల నిర్మాణాలలో రష్యా సహాయం చేస్తుంది.

వ్యవసాయ కార్యక్రమాలకు సహాయ విషయం తమ బృందం పరిశీలిస్తున్నట్లు శ్రీ యూకాబెనాక్ పేర్కొన్నారు.

ఈ బృందంవారు పాకిస్తాను తిరిగి వెళ్లినవెంటనే తమ నివేదిక సమర్పిస్తారు. ప్రాథమికాంశాలను పరిశీలించిన పిమ్మట రష్యా సహాయం గూర్చి అధికారికంగా ప్రకటిస్తుంది.

సోవియట్ నిపుణుల బృందంవారు రావల్పిండిలో నాలుగు రోజులు ఉన్న పిమ్మట తూర్పు పాకిస్తాన్‌కు వెడతారు.

## జపాన్ జాలరుల నౌక జాడ తెలియని స్థితి

టోక్యో, అక్టోబర్ 25 : 23 మందితో సహా నిన్న టిలిటన్‌దీవిలో ఒడ్డుకొట్టిన జపాన్ జాలరుల నౌక జాడ తెలియటం లేదు.

టిలిటన్‌దీవి సుమత్రా, బోర్నియోల మధ్య ఉన్నది. ఆ దీవి తీరాన నేడు జాలరుల శిక్షణ సంస్థకుచెందిన నౌక పడుచున్నది. కాని నిన్న ఒడ్డుపట్టిన నౌక కనిపించలేదు.

# అణ్వాయుధాలను ఉత్పత్తి చేయాలి

## ఫ్రాంక్ ఆంథోనీ వాదం

కలకత్తా, అక్టోబర్ 25 : అణ్వాయుధాలను ఉత్పత్తిచేసే శక్తిని అభివృద్ధి చేసుకొనడంలో భారతదేశం వెనుకబడితే, అది ఆత్మహత్యా సదృశమేనని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఫ్రాంక్ ఆంథోనీ అన్నారు.

స్వాతంత్ర్య—తిరుగుబాటు కార్యక్రమంలో భాగంగా ఫిలిప్పైన్స్ శ్రీ కీలర్‌కు నిన్న ఇక్కడ జరిగిన సన్మానసభలో మాట్లాడుతూ పాకిస్తాన్ శత్రుచర్యలవల్ల భారత దేశం నేర్చుకున్న ఉత్తమ పాఠం స్వశక్తిపై ఆధారపడి ఊరటం అన్నారు.

మన ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదం ఏర్పడే పరిస్థితిలో, ఇతర ప్రజాస్వామ్య రాజ్యాలపై ఆధారపడరాదన్న విషయం అనుభవపూర్వకంగా తెలిసిందన్నారు.

నిధి సుదాలవారు కలిసికట్టుగా పాకిస్తాన్ దురాక్రమణను ప్రతిఘటించటం భారత లౌకిక ప్రజాస్వామ్యానికి గొప్ప ఉదాహరణ అన్నారు.

# అధికోత్పత్తికి ఫిలిప్పైన్స్ మేలిరకం వరి విత్తనాలు

## ఎకరానికి 80 మణుగుల బియ్యం: ప్రస్తుతానికి 38 లక్షల ఎకరాల్లో సాగు

జబల్పూర్, అక్టోబర్ 25 : అధికాహారోత్పత్తి కార్యక్రమంలో భాగంగా ఫిలిప్పైన్స్ పరిచయించిన మెక్సికో గోధుమ విత్తనాలను దేశంలో వ్యాప్తిచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, కేంద్ర వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ షా నవాజ్ ఖాన్ నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

ఇవి మేలిరకం విత్తనాలని, వీటివల్ల ఎకరానికి 70 నుంచి 80 మణుగుల గోధుమ దాకా దిగుబడి వస్తుందన్నారయన్నారు.

ఈ విత్తనాలతో ప్రస్తుతానికి 20 లక్షల ఎకరాలలో గోధుమ, 30 లక్షల ఎకరాలలో వరిసాగు చేస్తారనార్చు అమెరికా సహాయ నిరాకరణ ధోరణి వల్ల ఆహారోత్పత్తి విషయంలో శీఘ్ర చర్యలు తీసుకొనవలసి వచ్చిందంటూ, వీటి ఎగుమతి శాతం లోటును దేశం తీర్చుకొనలేకపోవడానికి కారణం ఏమీ అనిపించడం లేదన్నారు.

—:o:—

## అతిరుద్ర మహాయజ్ఞం పూర్తి

మద్రాసు, అక్టోబర్ 25 : ప్రపంచ శాంతిసాధన నిమిత్తం శృంగేరి పీఠాధిపతులు జగద్గురు శ్రీ శంకరాచార్య ఏర్పాటుచేసిన నడకొండు రోజుల అతిరుద్ర మహాయజ్ఞం మొన్న ముగిసింది.

# మహబూబ్‌నగర్ జిల్లాకే జెట్ ఫైటర్ బహూకరణ

## 10 లక్షలు వసూలుకు పరిషత్ నిర్ణయం: డిశంబర్‌లో ముఖ్యమంత్రికి నిధి సమర్పణ

మహబూబ్‌నగర్, అక్టోబర్ 25 భారతి వైమానికి దళానికి మహబూబ్‌నగర్ జిల్లా తరపున రు 10 లక్షలతో ఒక జెట్ ఫైటర్ విమానాన్ని కొని ఇవ్వాలని యీ జిల్లా పరిషత్ తీర్మానించింది.

ఈ విమానానికి మహబూబ్‌నగర్ జిల్లా పూర్వపు పేరు అయిన "నగ్మార్" అని నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని కోరాలని కూడా నిర్ణయించారు.

జిల్లా పరిషత్తు యీ నెల 20వ తేదీన జరిపిన సమావేశంలో పై నిర్ణయాన్ని తీసికొంది.

ఈ పది లక్షల రూపాయల నిధిని వసూలు చేయడం కష్టం కాదని, ఎవరికడికి వెళ్లినా ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలిచ్చేందుకు అమితోత్సాహాన్ని చూపుతున్నారని సమావేశం అనంతరం పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. కె. రెడ్డి తెలియజేశారు. ముఖ్యమంత్రి డిశంబరు మొదటి వారంలో జిల్లాలో పర్యటనకు వచ్చినప్పుడు ఆయనకు ఈ మొత్తాన్ని అందజేయనున్నట్లు అయన వెల్లడించారు.

ప్రతి గ్రామంలోను గ్రామీణ స్వచ్ఛంద సేవాదళాన్ని ఏర్పాటు చేయాలని కూడా పరిషత్ నిర్ణయించిందన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ సమావేశ పత్రిక 'చైతన్య' తొలి సంచికను జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఎస్. ఆనంద విడుదల చేశారు. ఈ పత్రికను జిల్లా పౌరసంబంధ శాఖాధికారి సంకలనం చేశారు. దీనిలో జిల్లాలోని అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

—:o:—

## అధికాహారోత్పత్తి ప్రణాళికలు

### నవంబరు 6న ఢిల్లీలో అఖిలపక్ష సభ

నాగపూరు, అక్టోబర్ 24 : నేటి అత్యవసర పరిస్థితులలో అమలయ్యేవి ఆహార ప్రణాళికను గురించి చర్చించటానికై ఒక సర్వపక్ష సభను కేంద్ర అహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నవంబరు 6వ తేదీన ఢిల్లీలో సమావేశపరుస్తున్నారు.

పార్లమెంటు సభ్యులు, ప్రజా సోషలిస్టు పార్టీ నాయకులు అయిన శ్రీ హెచ్.వి. కామత్, శ్రీ సుబ్రహ్మణ్యం సమావేశానికి రమ్మని ఆహ్వానిస్తూ పంపిన లేఖలను అందించనున్నారు, తామీ సమావేశానికి హాజరవుతామని విలేఖరులకు చెప్పారు.

ఉత్పత్తి లక్షిత చేయటమేగాక అధిక ధాన్యాలు, ఎరువుల సంబంధిత వాణిజ్యాన్ని వాటివారి నుండి, రైతుల నుండి పరిపుష్టమయిన రీతిలో జరగాలని శ్రీ కామత్ అన్నారు.

—:o:—

## రక్షణ నిధికి రూ. 30 వేల విరాళం

### దక్షిణ భారతఫిలిం కళాకారులచే

మద్రాసు, అక్టోబర్ 24—దక్షిణ భారత చలన చిత్ర కళాకారులు నిన్న జాతీయ రక్షణ నిధికి 30 వేల రూపాయలను విరాళంగా యిచ్చారు. ఇందులో 25 వేల రూపాయలను వారు క్రికెట్ మ్యాచ్‌ను ఆడడం ద్వారా సంపాదించారు.

కృష్ణాజిల్లా కలెక్టరు జగన్నాథ శంకరరావు మచిలీపట్నం కాలేజ గ్రౌండ్‌లో అయిదువేల రూపాయలు, 50 బంగారు నాణాలను రక్షణ నిధికి అందజేశారు.


## ది ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

### టెండరుదార్లకు ముఖ్యమైన నోటీసు

*

టెండరు అప్లికేషన్ ఫారంలో 9 వ కాలం లోని "క్వింటాల్ బియ్యానికి కిలోమీటర్‌కు రవాణా ఛార్జీల రేటు ఫుడ్ కార్పొరేషన్ నిర్ణయించే డెలివరీ కేంద్రానికి, అత్యంత సమీపంలోని మిల్లింగ్ కేంద్రానికి ఉన్న గరిష్ట దూరానికి యీ ఛార్జీని అనుమతిస్తారు. ఒకటిగాని, అంతకన్నా ఎక్కువగాని మిల్లర్ రైసుమిల్లులు ఉంటేదానిని మిల్లింగ్ కేంద్రంగా నిర్వచించడం జరిగింది. (రేటును అక్షరాలలోను, అంకెలలోను తెలియజేయవలెను.)" అను వాక్యానికి బదులుగా యీ క్రింది వాక్యాన్ని చదువుకోవలయును

"ఎఫ్ ఏజంటుయొక్క మిల్లునుండి ఫుడ్ కార్పొరేషన్ నిర్ణయించే డెలివరీ కేంద్రానికి క్వింటాల్ బియ్యానికి కిలోమీటరుకు అయ్యే రవాణా ఛార్జీల రేటు (రేటును అక్షరాలలోను, అంకెలలోను తెలియజేయవలెను)

రీజినల్ మేనేజరు.
25-10-65



## హిందుపూరు మునిసిపాలిటీ, హిందుపూరు

### టెండరు నోటీసు

ఈ క్రింద రాయబడిన వానికి సంబంధించిన నీలవేసి టెండర్లను, హిందుపూరు మునిసిపాలిటీ తరఫున సంతకం చేసిన వారు ప్రత్యేకమైన లేక సీలు వేసిన కవరులో 6-11-65 తేదీ సా. 4 గంటలవరకు అందుకొనుటకు, అవేరోజు సా. 4-30 గంటలకు, అప్పట్లో హాజరైనవారి సమక్షమున తెరవబడును. టెండరు షెడ్యూళ్ళు హిందుపూరు 1-11-65 తేదీనుండి 5-11-65 తేది సా. 4 గంటలవరకు, పని దినాలలో యిచ్చబడును, హిందుపూరు మునిసిపల్ ఇంజనీరువారి వద్ద లభ్యమగును.

టెండరు షెడ్యూళ్ళ రేటు రూపాయలు రు. 1000-00 అయినట్లయితే టెండరు షెడ్యూళ్ళ సెట్టుకు రు. 0-62 పైసలు వంతున, రు. 1000/- లకు పైబడిన విలువ టెండరు షెడ్యూళ్ల సెట్టుకు రు. 2-04 వంతున ఈ క్రింది సంతకముదారునకు మనిషార్థముద్వారా లేక మునిసిపల్ ట్రెజరీలో చెల్లించవలెను.

| క్ర. సం. | పని పేరు | టెండరు స్వీకరించు | టెండరు దరఖాస్తు | టెండరు డిపాజిట్ |
|---|---|---|---|---|
| 1. | రోడ్లు, బిల్డింగులు మరియు స్థితిలో నుండునట్లు నుండుటకు సంబంధించిన సివిల్ పనులు చేయుట. | రు. 4,000— | రు. 100— | రు. 100— |
| 2. | పి. జి. మేక్ పోల్సు మరియు ఎం. ఎస్. రాడ్స్ గ్రేటింగ్సుతో కూడినవి. | 1,000— | 25— | 25— |

అనంతపూరు జిల్లా
20—10—65

కే రామనాథం,
ఎగ్జిక్యూటివ్ & స్పెషల్ ఆఫీసరు, హిందుపూరు.


Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd, by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3 Editor; S. Sambhu Prasad.
Phone: Vijayawada 2667 & 2660.

## నూనె సంపదకు పునాదులు వేస్తుంది

పెట్రోలియంలోంచి వచ్చే పంటచేలను శక్తితో నడిచేటటువంటి ట్రాక్టర్లు, లోడర్లు, మర నాగళ్ళు మరియు అనేక యితర పనిముట్లు, యంత్రాలు ఉపయోగించడం ద్వారా మనవన్ని అధికాహార ఉత్పాదన శక్తి ఎన్నో రెట్లు పెరిగింది. పెట్రోలియంనుంచి తయారైన పదార్థాల సహాయంతో బావులు సారవంతం చేయబడి, పంటల్ని కీటకముల బారినుంచీ, నాచు, కలుపు మొక్కల బారినుంచీ రక్షించుకోవడం జరుగుతున్నది.

దేశంయొక్క ప్రధాన కర్తవ్యాల్లో ఒక పేమిటంటే స్వయంపోషకత్వం సాధించే విధంగా అధికాహారోత్పత్తి చేయడం. ఇండియన్ ఆయిల్ అహారోత్పత్తిని అధికం చెయ్యడానికి వ్యవసాయదారునికి సహాయం చేస్తున్నది.

ఇండియన్ ఆయిల్ అన్ని రకాల పెట్రోలియం పదార్థాలను శుద్ధిచేయడమే కాకుండా, అనేక పైపులైన్లద్వారా వాటిని రవాణాచేసి, అమ్మకం చేస్తుంది. వ్యవసాయము, పరిశ్రమలు, రవాణా మరియు యితర జాతీయ నిర్మాణ కార్యక్రమాలనేకానికి కలిగే అత్యవసరాలు తీరేందుకు అతి శ్రమతో కూడిన ప్రయత్నం చేస్తున్నది.

INDIANOIL — ఆర్థిక ఉన్నతికి దేశముయొక్క ఫ్రెండ్
ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్

mas. IOC. 5227 FEL